E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 74 (కాంప్లిమెంటరీ కాపీ) 6-2-2024 పేజీలు : 14

Digital Edition

## రూ. 29 కే కిలో బియ్యం..

### భారత్‌రైస్ పేరుతో కొత్త పథకానికి శ్రీకారం



పార్లమెంట్ ఎన్నికలకు ముందు కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది కేంద్ర సర్కార్. పేద, దిగువ, మధ్యతరగతి ప్రజలకు చేరువయ్యేలా ఈ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెడుతోంది. పేదలకు అండగా నిలిచేందుకు భారత్ రైస్ తీసుకొస్తోంది. మంగళవారం భారత్ రైస్ విక్రయాలకు కేంద్రం శ్రీకారం చుట్టింది.

## సిఎం రేవంత్‌తో పలువురు కంపెనీ ప్రతినిధుల భేటీ

### మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి

హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజా సాక్షి

హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి.





## కృష్ణా ప్రాజెక్టుల కోసం మరో ఉద్యమం



- నల్లగొండ నుంచే మలి పోరాటం
- కేంద్రం చేతికి జుట్లు ఇచ్చిన కాంగ్రెస్
- మా నీళ్లు మాకే అని పోరాడిన చరిత్ర మనది
- 13న నల్లగొండలో భారీ బహిరంగ సభ
- గతంలో మేము కేంద్రం ఒత్తిడికి తలొగ్గలే
- పోరాటాలు మాకు కొత్త కాదని హెచ్చరిక
- కృష్ణాపరివాహక ప్రాంతాల ప్రతినిధులతో కెసిఆర్ సమావేశం

తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకునేలా కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు సిద్ధమయ్యారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు నష్టం వాటిల్లేలా.. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు.. ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు.

## ఆరు గ్యారెంటీల కోసం అవస్థలు



కాంగ్రెస్ పార్టీ పాలన తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలుప్రజల పాలిట గారడీలుగా మారాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫించన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇంత వరకు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వనరులు ఎట్లా సమకూర్చుకుంటుందో స్పష్టత లేదని ఆరోపించారు. అప్పులు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయ త్నిస్తున్నదని పేర్కొన్నారు. పొదుపు సంఘాల మహిళల సమా వేశంలో అనేక సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చరన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

## బిఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

- కాంగ్రెస్‌లో చేరిన పెద్దపల్లి ఎంపి
- పెద్దల సమక్షంలో కండువా కప్పుకున్న వెంకటేశ్
- సిఎం రేవంత్, మల్లు భట్టి తదితరుల హాజరు

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. వరుసగా నేతలు బాఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో వెంకటేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అంతకుముందు ఢిల్లీలో రేవంత్ రెడ్డితో కలిసి కారులో కేసీ వేణుగోపాల్ నివాసానికి వెళ్లారు. అక్కడ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, హస్తం పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. అందరి సమక్షంలో ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు వేణుగోపాల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరికొంతమంది వెంకటేష్ అనుచరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఈ తరుణంలో వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం వెంకటేష్ పెద్దపల్లి ఎంపీగా ఉన్నారు.



## హైదరాబాద్ సహా 17 ఎంపీ స్థానాలు బీజేపీ టార్గెట్

- పాతబస్తీలోనూ హిందువులంతా ఓటుబ్యాంకుగా మారబోతున్నరు
- అసెంబ్లీ ఎన్నికల్లో లక్షలాది భోగస్ ఓట్లు పడ్డాయి
- భారీ ఎత్తున ఓట్లు గల్లంతయ్యాయి
- ఈరోజు రాత్రి హుజూరాబాద్ లోని రంగాపూర్ లో రాత్రి బస చేస్తున్నా
- దేశానికి దిశ దశ చూపేది నరేంద్రమోదీ మాత్రమే
- బీజేపీలో చేరే వారికే రాజకీయ భవిష్యత్తు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- కరీంనగర్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం



## కెసిఆర్‌కు మంత్రి ఉత్తమ్ సవాల్

- కాళేశ్వరంతో తెలంగాణ సర్వనాశనం
- కృష్ణా జలాలపై దమ్ముంటే చర్చకు రావాలి



## రేవంత్ అసభ్యపదజాలంపై కవిత ఆగ్రహం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. 'ఎక్స్' వేదికగా సీఎం వైఖరిపై మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై అసభ్య పదజాలం ప్రయోగించిన సీఎం రేవంత్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై పోలీసులు కేసు నమోదు చేయకపోతే న్యాయస్థానాలను ఆశ్రయి స్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే, దళిత బిడ్డ బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఢిల్లీ రిమోట్ కంట్రోల్ పాలన రాచరిక వ్యవస్థను తలపిస్తోందన్నారు. సూర్యునిపై ఉమ్మేస్తే అది తిరిగి మీ మీదే పడుతుందన్న విషయం రేవంత్ రెడ్డి మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించిన కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని కవిత వ్యాఖ్యానించారు.

## సెల్ ఫోన్ రిపేరింగ్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ : పట్టణంలోని చిన్నజీయర్ స్వామి ట్రస్టు భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ నెల పదిహేనవ తేదీ నుండి సెల్ ఫోన్ రిపేరింగ్ కోర్సు లో నెల రోజుల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి తెలిపారు.రాయికల్ పరిసర మండలాల్లోని పద్దెనిమిది నుండి ముప్పై సంవత్సరాల లోపు వయస్సు కలిగి పదవ తరగతి పూర్తి చేసిన ఆసక్తి గల నిరుద్యోగ యువకులు తమ దరఖాస్తులను ఈ నెల పదవ తేదీలోపు సమర్పించవచ్చన్నారు. పేరు నమోదు రిజిస్ట్రేషన్ వివరాలకు 9963347142 చరవాణి నంబర్ యందు సంప్రదించవచ్చన్నారు.

## గృహ జ్యోతి పథకం కు సంబంధించిన సమాచారాన్ని సేకరించండి



విద్యుత్ శాఖ వైరా డివిజన్ డి ఈ ఎన్ కృష్ణ.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోయే గృహజ్యోతి పథకం కు సంబంధించి లబ్ధిదారుల నుండి సంబంధిత సమాచారము సేకరించే ప్రక్రియలో భాగంగా మధిర, ఎర్రుపాలెం మండలాల స్పాట్ బిల్లర్స్ ( మీటర్ రీడర్స్) తో విద్యుత్ శాఖ వైరా డివిజన్ డి ఈ ఎన్. కృష్ణ మధిర సబ్ డివిజన్ ఆఫీసులో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ప్రతి గృహ విద్యుత్ వినియోగదారుడు ఈ పథకం కింద లబ్ధి చేకూరేలా వారి యొక్క ఆధార్, రేషన్ కార్డు నెంబర్ (ఫుడ్ సెక్యూరిటీ కార్డు), సెల్ నెంబర్ సేకరించి సంబంధిత వినియోగదారుని విద్యుత్ సర్వీస్ నెంబర్ కు అనుసంధానం చేయవలసినదిగా శిక్షణ ఇచ్చినారు. ఈ సమావేశంలో మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ ఎ. శివాని, మధిర పట్టణ మరియు రూరల్ ఏఈలు ఎస్. అనిల్ కుమార్, కె. నాగేశ్వరరావు లతోపాటు సబ్ ఇంజనీర్స్ మరియు మీటర్ రీడర్స్ పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం





దేవరకద్ర /అడ్డాకుల (ప్రజా గొంతుక):వికె

అడ్డాకుల మండల కేంద్రంలో మంగళవారం నాడు దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం గతంలో ప్రమాదంలో గాయపడిన దాసరి రాములు కి 5000 రూపాయలను మరియు బుసెంట్రల్ ఐటిబిపి ఆర్మీ ఎడ్యుకేషన్ కోరకు యన్ నరేందర్ 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించరు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోట శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయమోహన్ రెడ్డి , దేవరకద్ర నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు షఫి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు,శేఖర్ రెడ్డి,దశరథ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి,రవింధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ఎల్లన్న, మెహన్, సింగిల్ విండో డైరెక్టర్ బుచ్చన్న గౌడ్,రాష్ట్ర ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి రాములు,దేవన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

ప్రజాగొంతుక /కేసముద్రం/ ఫిబ్రవరి /6




పాఠశాల నుండి బదిలీపై వెళ్లినటువంటి సురేఖ మేడం గారిని సత్కరించుకోవడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ గారు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని క్రమశిక్షణతో చదివి అనుకున్నది సాధించాలని చెప్పడం జరిగింది బదిలీపై వెళ్లినటువంటి సురేఖ గారు మాట్లాడుతూ రంగాపురం పాఠశాలలో పనిచేయడం అదృష్టంగా భావించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా దీక్షిత్ వ్యవహరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ సరిత రాజ్ కుమార్ సంతోష్ అశోక్ లక్ష్మణమూర్తి పాల్గొనడం జరిగింది.

## ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె,

# గ్రామీణ భారత్ బంద్ ను ఆశా వర్కర్లందరూ జయప్రదం చేయాలి..

సిఐటియూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను ఆశా వర్కర్లందరూ జయప్రదం చేయాలని మధిర మండలం దెందుకూరు గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ కి సమ్మె నోటీసును కార్మికులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఐఎన్ టియుసి- ఏఐటియుసి సిఐటియు హెచ్ఎంఎస్ - ఐఎఫ్ టియు - ఐఎఫియు ఐఎఫ్ టియు బిఆర్ టియు టిఎన్ టియుసి ఎఐయుటియుసి) కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా (రైతు-వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక) 2024 ఫిబ్రవరి 16న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించాయి.

తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉద్యోగ, సంఘాలకు అనుబంధ యూనియన్ గా ఉన్న మేము ఎన్హెచ్ఎం స్కీమ్కు బడ్జెట్ పెంచాలని, ఆశాలకు కనీస వేతనం రూ.26,000/-లు ఇవ్వాలని కోరుతూ ఈ జాతీయ సమ్మెతో పాటు గ్రామీణ బంద్ లో భాగస్వాములమౌతున్నామని తెలియజేస్తూ, పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్-22, సబ్ సెక్షన్ (1) అనుసరించి ఈ సమ్మె నోటీస్ ఇస్తున్నాం.

2024 ఫిబ్రవరి 16న జరుగనున్న దేశవ్యాపిత సమ్మెలో మా యూనియన్ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)లోని ఆశా వర్కర్లందరూ పాల్గొంటారని తెలియజేస్తున్నాం.

ఈ సమ్మెకు సంబంధించిన డిమాండ్లను దీనితో జతపరుస్తున్నాము.

డిమాండ్స్

1. ఎన్హెచ్ఎంకు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలి.
2. 45వ ఐఎల్ సి సిఫారసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించాలి.
3. కనీస వేతనం రూ.26,000/-లు చెల్లించాలి.
4. ప్రతినెలా రూ.10,000/-లు పెన్షన్ చెల్లించాలి. ఈఎస్ఐఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి.
5. నాలుగు లేబర్ కోడ్సు - విద్యుత్ సవరణ బిల్లు-2022ను రద్దు చేయాలి.
6 రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.
7. ప్రభుత్వరంగ సంస్థల వాటాలు అమ్మడం, ప్రైవేట్పరం చేయడం ఆపాలి.
8. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉపాధి హామీ పథకాన్ని విస్తరింపజేయాలి. పని రోజులు 200లకు, కనీస వేతనం రోజుకు రూ.600/- లకు పెంచాలి. జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేయాలి.



9. గ్యారంటీతో కూడిన సేకరణతో పాటు, అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఎసి2 ం 50% ఉండేలా ఇచ్చి చట్టబద్ధత కల్పించాలి.
10. ధరల పెరుగుదలను అరికట్టాలి. ఆహార మరియు నిత్యావసర వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించాలి. పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంట గ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలి.
11. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ను విస్తరింపజేయాలి. 14 ముఖ్యమైన వస్తువులు చేర్చి దాని పరిధిని విస్తరించాలి.
12. నేషనల్ మానిటైజేషన్ పైపైన్ పాలసీని రద్దు చేయాలి. 13. అట్టడుగు వర్గాలపై అణచివేతను అరికట్టాలి. సామాజిక న్యాయాన్ని కాపాడాలి.
14. సార్వత్రిక నాణ్యమైన ఆరోగ్యం, విద్యను అందించడం, జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) 2022ను రద్దు చేయాలి. ఈ సందర్భంగా ఆశా అధ్యక్ష కార్యదర్శులు వేము లక్ష్మి, కొప్పల సృజన, వేల్పుల లీల,భారతి, తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహన్

ప్రజా గొంతుక గద్వాల టౌన్:

జిల్లాలో ఈ నెల12వ తేదీన జాతీయ జరిగే నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్సు హాలులో నిర్వహించిన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అపూర్వ్ చౌహన్ మాట్లాడుతూ ఈ నెల 12న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని సంబంధిత శాఖల అధికారులు అందరు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, అంగన్ వాడి సెంటర్లు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్రామాలలో ముందస్తుగా టాం టాం ద్వారా ప్రజలకు అవగహన కల్పించాలన్నారు. ఈ నెల19 లోగా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులందరికీ 100శాతం నివారణ మాత్రలు అందించే లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం 1నుంచి19సంవత్సరాల వయసు వరకు రెండుసార్లు ఈ మాత్రలు అందించడం జరుగుతుందని, 2 సంవత్సరాల వయసులోపు వారికి అర మాత్ర, 2 నుంచి19 సంవత్సరాల వయసు వారికి ఒక మాత్ర అందించడం జరుగుతుందని తెలిపారు. మాత్ర వేసుకునే ముందు



విద్యార్థులు భోజనం చేసే విధంగా ఉపాధ్యాయులు, అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శశికళ, డాక్టర్ సిద్దప్ప, జిల్లా ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ హృదయరాజు, డిపిఓ శ్యాంసుందర్, శిశు సంక్షేమ శాఖ అధికారి ముసాయిదాబేగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పెద్దపులి నాగారం గ్రామ కమిటీ

కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా గణపురం రాజు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి దశరథ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ వెయ్యడం జరిగింది

ప్రజాగొంతుక //ప్రతినిధి// మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామంలో ఆదివారం మాజీ సర్పంచ్ కావలి దశరథ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వేయడం జరిగింది

ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉప అధ్యక్షునిగా ఎండి అన్వర్ ఖాన్,జనరల్ సెక్రటరీగా కొత్తపల్లి సిద్ధులుగౌడ్,మరియు సెక్రటరీగా ఫిరోజ్ ఖాన్,అలాగే మిగతా సభ్యులను ఎన్నుకోవడం జరిగిందికమిటీ వేసిన అనంతరం సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం కాంసెన్సీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఎల్ఆర్ నీ కలిసి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కావాలి దశరథ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు కేఎల్ఆర్ ని సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# తెలంగాణ అగ్నిపత్ స్కీం పై గెస్ట్ లెక్చర్ కార్యక్రమం....





ప్రజా గొంతుక /వరంగల్ జిల్లా :

సీకేఎం గవర్నమెంట్ కళాశాల ఎన్సిసి ఆధ్వర్యంలో త్రివిధ సాయుధ దళాలలో తెలంగాణ అగ్నిపత్ స్కీం పై గెస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా విస్తృత ఉపన్యాసకునిగా విచ్చేసినటువంటి సార్జెంట్ కే రాజేష్ మాట్లాడుతూ అగ్నిపత్ స్కీం అనేది భారతీయ సాయిధ దళాలలో ఒక రిక్రూట్మెంట్ పథకం ఇందులో ఎంపికైన అభ్యర్థులు నాలుగు సంవత్సరాల పాటు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో కానీ ఆర్మీలో కానీ అగ్ని వీరులుగా నమోదు చేయబడతారు, ఈ పథకం అనేది ఫిట్టర్, యువ దళాలను మోహరించడానికి అధికారి స్థాయి కంటే తక్కువ ఉన్న వ్యక్తుల కోసం చేసే రిక్రూట్మెంట్ ప్రక్రియ అయితే ఈ ప్రక్రియ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్ని వీర్ ఫేస్ వన్ లైన్ పరీక్షను కలిగి ఉంటుందని పరీక్ష ద్వి భాష (ఇంగ్లీష్, హిందీ) భాషలో నిర్వహింపబడుతుందని అన్ని ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయని సైన్స్ సబ్జెక్టులు, సైన్స్ సబ్జెక్టులు కాకుండా ఇతర రెండింటిని ఎంచుకునే అభ్యర్థులకు పరీక్ష ఒకే విధానంలో ఒకే సిట్టింగులో నిర్వహింపబడుతుందని ఇందులో ఎన్సిసి ఏ సర్టిఫికెట్, బి సర్టిఫికెట్, సి సర్టిఫికెట్లు ఉన్నవారికి అదనంగా మార్కులు కలుస్తాయని తెలిపారు.

అనంతరం వరంగల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మాధవి మాట్లాడుతూ యువత ముఖ్యంగా బాలికలు ముందు వరుసలో ఉండి దేశభక్తిని చాటుకోవాలని, ఈ నెల ఫిబ్రవరి 11 తారీకు జరిగే అగ్ని వీర్ పరీక్షకు అధిక స్థాయిలో విద్యార్థులు నమోదు చేసుకొని దేశానికి సేవ చేయాలని కోరారు.

అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి మాట్లాడుతూ యువత ముఖ్యంగా యుక్త వయసులో ఉన్న వారికి ఇలాంటి అగ్నిపత్ లాంటి స్కీములు బాగా ఉపయోగ పడతాయని, మంచి నడవడిక, క్రమశిక్షణతో కూడుకున్నటువంటి జీవితం యువతలో రావాలంటే ఇలాంటి మంచి మార్గాలను అన్వేషిస్తూ యువత దేశ రక్షణలో ముందుండాలని మాతృభూమిపై మక్కువ పెంచుకొని తోటి వారిలో దేశభక్తిని రగిలించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, మోహన్, కుమార్, రమేష్, అరుణ, సుమలత, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, కళాశాల విద్యార్థులు, ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొనడం జరిగింది.

# రెండో రోజు ఈవీఎంల ఎఫ్ఎల్ సీ నిర్వహణ

– జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:
రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య పర్యవేక్షణలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడాన్లో ఈవీఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్ సి) నిర్వహించారు.రెండో రోజు పరిశీలన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ వరకు తనిఖీలు చేస్తున్నామన్నారు.ఎఫ్ఎల్ సీ ప్రక్రియను సీసీ కెమెరాలతో రికార్డు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ప్రక్రియను లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా చూసేలా ఏర్పాట్లు చేశామన్నారు.ఈవీఎంల గోడౌన్ వద్ద ఎఫ్ఎల్సీ నిర్వహణ ఏర్పాట్లు, బందోబస్తు,వెబ్ కాస్టింగ్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎం గోడౌన్ ప్రాంగణంలోకి రాకపోకలను నియంత్రించేలా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు.పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత



మాత్రమే గుర్తింపు కార్డులు ఉన్న వారిని ప్రాంగణంలోకి అనుమతిస్తారు అని స్పష్టం చేశారు.ఈ ఫస్ట్ లెవెల్ చెకింగ్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్,ఎన్నికల విభాగం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పాలన లక్ష్యం.



పార్లమెంట్ ఎన్నికల బూత్ స్థాయి మీటింగ్
కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి..

**ప్రజా గొంతుక న్యూస్/ కుత్బుల్లాపూర్ రంగారెడ్డి జిల్లా బ్యూరో చీఫ్ సురేష్..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ లో పార్లమెంటరీ ఎన్నికల బూత్ స్థాయి మీటింగ్.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకర్గాని 10 కోట్ల నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసారు. నియోజకవర్గానికి కేటాయించిన 10 కోట్ల నిధులను ఒకొక్క డివిజన్ కి కోటి రూపాయలతో 20 శాతం స్కూల్స్, 10 శాతం నీటి సమస్యలు మరియు 70 శాతం నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్స్, ప్యాచ్ వర్క్, కమ్యూనిటీ హాల్స్ వంటి వాటికి ఉపయోగిస్తామని తెలియజేసారు మరియు నియోజకవర్గం లో తలెత్తిన అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

ఖమ్మం వాస్తవ్యులు శ్రీ సతీష్ కుమార్ (జూనియర్ అసిస్టెంట్), జ్యోతి (స్కూల్ అసిస్టెంట్, జడ్.పి.హెచ్.ఎస్ మాగల్లు, నందిగామ మండలం) దంపతుల 25వ వివాహ మహోత్సవము సందర్భంగా మధిర పట్టణం లోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు. రామిశెట్టి సతీష్ కుమార్ జ్యోతి మీరు ఇలాంటి పెండ్లీ రోజులు మరెన్నో జరుపుకోవాలని మీకు మంచి ఆరోగ్యం, మంచి ఆయుషు , మీ దాంపత్య జీవితము చల్లగా ఉండాలని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము. అలాగే

రామిశెట్టి సతీష్ కుమార్ జ్యోతి లకు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుచున్నాము. ఇలాగే ప్రతి ఒక్కరూ వారి పెళ్లి రోజులను పుట్టినరోజులను మా సేవాసదనము నందు నిర్వహించుకుని మానసిక దివ్యాంగ పిల్లలకు చేయూతనివ్వాలని కోరుకుంటున్నాము. ఇట్లుమదర్ థెరిస్సా సేవాసదనముమానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం, మధిర. 8328226423.

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి



ప్రజా గొంతుక న్యూస్ /ఫిబ్రవరి 6 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)

షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (ఎస్ సి హెచ్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక హాల కి వినతి పత్రం అందజేశారు. కొత్తగూడెం మెడికల్ కాలేజీ రోడ్డు నుండి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో సగభాగం ఏజెన్సీ ప్రాంత లక్షలాదిమంది ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరిగిందని కలెక్టర్ తో విన్నవించారు. స్థానిక ఎస్సీ కులాల తొలగించిన స్థానిక రిజర్వేషన్ విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ పరంగా జడ్పిటిసి,ఎంపీటీసీలను అమలు చేయాలి, అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగినందున ఎస్సీ రిజర్వేషన్ 20% పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ పేద రైతుల తరతరాల సాగు భూములకు, పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. ఇల్లు లేని నిరుపేద ఎస్సీలకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు వెంటనే మంజూరు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాలహక్కల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకలి సైమన్, రాష్ట్ర కార్యదర్శి రజిని అంబేద్కర్, రాష్ట్ర నాయకులు ఇనుముల వెంకటేశ్వర్లు, జిమ్మిడి సడలమ్మ, జిల్లా నాయకులు కత్తి బాలకృష్ణ,కండే రాములు, కండె మనోహర్, బోడ ముత్తయ్య, దార శ్రీనివాస్, సోంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



ప్రజా గొంతుక పిబ్రవరి 6న నారాయణఖేడ్

నారాయణఖేడ్ పట్టణంలోని మంగళవారం రోజ ఇంద్ర చౌక్ యందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చెసినా కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతు మా ముఖ్యమంత్రి పైన అనుచిత వాఖ్యలు వెంటనే వెనకకి తీసుకోవాలని లేకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు తగిన గుణపాఠం చెపుతారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ లో తృతీయ స్థానం



ప్రజా గొంతుక /కేసముద్రం/ ఫిబ్రవరి/ 6

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కు చెందిన విద్యార్థినికి జాతీయ స్థాయి నెట్ బాల్ లో తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. జనవరి 31 నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బోరవానిలో జనవరి 31 నుంచి జరిగిన 36వ జూనియర్ జాతీయ నెట్ బాల్ ఫాస్ట్ ఫైవ్ ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న పాఠశాలకు చెందిన విద్యార్థిని గుగులోతు ఐశ్వర్య ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. ఈ సందర్భంగా ఐశ్వర్యను యాకాంతం గౌడ్, ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్ , పీఈటి డెక్క లక్ష్మణ్ మరియు ఉపాధ్యాయులు సన్మానించారు.

## లోడీ సేవా సంస్థ ఆధ్వర్యంలో చెక్ డ్యాములు నిర్మాణం




తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్

చెక్ డ్యామ్ నిర్మించడం వల్ల నీటిమట్టం పెరుగుతుందని లోడి సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలశౌరి అన్నారు. మోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానస్ యూని దాస్ సహకారంతో మోడీ సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగిరెడ్డి ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండలంలోని జాల్బాయ్ తండా, బొంత గట్టు నాగారం గ్రామాలలో చెక్ డ్యాములు నిర్మించారు. మంగళవారం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి పూర్తయిన చెక్ ద్యమ్ ను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వర్షాకాలం నీరంతా వృధాగా పోతుందని చెక్ డ్యాములు నిర్మించడం వల్ల నీరు నిల్వ ఉండి నీటిమట్టం పెరగడం వల్ల బోరు బావుల లో పుష్కలంగా నీరు ఉండడం వల్ల పంటలు బాగా పండుతాయని వారి సూచించారు. దీనితోపాటుగా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయాన్ని చేసి మంచి ఆహారాన్ని తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కొడేం సత్యనారాయణ, కనకం రవీందర్, భూక్య బిచ్చ, మూడవత్ తిరుమల, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య కు తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులు,రామభక్తులు



తొర్రూర్ ఫిబ్రవరి 6(ప్రజా గొంతుక )

అయోధ్య శ్రీరామ జన్మభూమి వద్ద భవ్య మందిరం నిర్మాణం పూర్తి కావడంతో శ్రీరాముని దర్శించుకోవడం కోసం తొర్రూరు నుండి బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు,రామభక్తులు తరలి వెళ్ళడం జరిగింది.తొర్రూర్ పట్టణంలోని పాటిమీద రామ మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.గత 500సంవత్సరాలుగా హిందువుల పోరాటం ఫలితంగా నేడు అయోధ్య లో భవ్యమైన శ్రీరామ మందిర నిర్మాణం జరిగింది అని,ఆదర్శ మూర్తి శ్రీరాముడు అందరికీ దేవుడు.నరేంద్ర మోడీ వంటి సమర్థ నాయకత్వం వల్లనే యావత్ హిందూ సమాజం ఎదురుచూస్తున్న అయోధ్య శ్రీరామ జన్మభూమి వద్ద భవ్య మందిరం నిర్మాణం జరిగింది.నేడు యావత్ సమాజం మొత్తం జైశ్రీరామ్ అంటూ నినదిస్తూ నరేంద్ర మోడీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాది.ఈకార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ఆర్),పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు మంగళపల్లి యాకయ్య,పైండ్ల రాజేష్,సిహెచ్.విజయ్ కుమార్,కాగు నవీన్,గట్ల భరత్,పప్పుశెట్టి సంతోష్,గంధం రాజు,నూకల నవీన్,కుమ్మరికుంట్ల శివ, సురేష్,హరీష్,నాగేష్,రాజ కుమార్,శ్రీనాథ్,ఉదయ్, శోభన్,మహేష్,సందీప్, తదితరులు పాల్గొన్నారు

## సైడ్ డైన్ వాల్,కల్వర్ట్ ల పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎంపీటీసీ తాటి తులసి

పాల్గొన్న పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఏఈ సురేష్ బాబు



ప్రజా గొంతుక ఫిబ్రవరి 6 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి గడ్డం వెంకటేష్:

ములకలపల్లి మండలంలో మూకమామిడి,చౌటిగూడెం పంచాయతీలలో మండలపరిషత్ నిధుల నుండి సైడ్ డైన్ వాల్,కల్వర్ట్ ల పనులకు మూకమామిడి ఎంపీటీసీ తాటి తులసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ ఏఈ సురేషబాబు,పంచాయితీ సెక్రటరీ అరుణ్ కుమార్,గ్రామ పెద్దలు కుంజా రాజులు,ఆనంతుల సత్యనారాయణ,తాటి వీరభద్రం,కొండ్రు ప్రసాద్ కాకా రమేష్ అశోక్ దర్గాన్న,బుజ్జి బాబు,కొండ్రు శ్రీను,కొడిమే ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పి ఎ సి ఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ఫిబ్రవరి 6 దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణంలో హాస్పిటల్లో జరిగినటువంటి పిఏసిఎస్ డాక్టర్ దూదిపాల వేణుధర్ ఘనంగా జరిగినాయి. ప్రజా సంఘం నాయకులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ప్రజా సంఘం నాయకులు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో విరజిల్లుతూ పేదల పక్షాన బడుగు బలహీన వర్గాలకు గర్వకారణం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాచమల్ల నాగయ్య ముదిరాజ్,రుద్రవీణ రిపోర్టర్ పులిజాల గోవర్ధన్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పున్న శ్రీను, అబ్దుల్ కలాం, వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు వరికుప్పల శీను( ఎక్స్ ఆర్మీ), కుమ్మరి సంఘం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, కలిసిన తెలంగాణ అగ్ర నేతలు





ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ,అగ్ర నేత రాహుల్ గాంధీని సీఎం రేవంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది.రేవంత్ రెడ్డి తాజా రాజకీయ పరిణామాలు గురించి ఢిల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు కలిసిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల పై వారితో చర్చించిన సోనియా గాంధీ తెలంగాణలో సోనియాగాంధీని పోటీ చేయమని కోరిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. సానుకూలంగా స్పందించిన సోనియా

## కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్" తో కేంద్రానికి కనువిప్పు కలగాలి

కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై సకల జనులు కేంద్రంపై తిరగబడాలి విపక్ష, ప్రజా సంఘాల జిల్లా నేతలు



ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 6/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) కేంద్రంలోని బిజెపి సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాపితంగా జరగనున్న కార్మికుల సమ్మె, గ్రామీణ బందును విజయవంతం చేసి కేంద్రానికి కనువిప్పు కలిగించేయాలని విపక్ష పార్టీలు, ప్రజా సంఘాల జిల్లా నేతలు పిలుపునిచ్చారు. సమ్మె, బంద్ ప్రచారంలో భాగంగా మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో జగిరిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు, ప్రజాపంథా జిల్లా కెచ్చల రంగారెడ్డి, సిపిఐ ఎమ్మెల్ న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వర్ రావు, టిజెఎస్ జిల్లా నాయకులూ మల్లెల రామనాథం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానివి కార్పొరేట్ విధానాలని, దేశ సంపదను, కార్మిలు, రైతుల కష్టార్జితాన్ని అదానీ, అంబానీలాంటి కార్పొరేట్ దిగ్గజాలకు కట్టబెడుతూ దేశాన్ని దివాళా తీయిస్తున్నారని విమర్శించారు. రైతాంగానికి ప్రయోజకనకరంగా వున్నా ఎఫ్సీఐ, సీసీఐ, నాఫెడ్ వంటి సంస్థలను ఎత్తివేసే కుట్రలు చేస్తోందని అన్నారు,. అశాస్త్రీయంగా నిర్ణయించిన కనీస మద్దతు ధరలవల్ల రైతులు ఏటా రూ.4 లక్షల కోట్లు నష్టపోతున్నారని, సరైన పంటల ప్రణాళిక రూపొందించకపోవడం వల్ల రైతులు పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి దేశంలో ఏర్పడిందని అన్నారు. అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకు అప్పగించి లక్షలాది మంది ఉద్యోగులను, కార్మికులను రోడ్డుపాలు చేసిందని విమర్శించారు. కార్మిక చట్టాలను పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా మార్చివేస్తోందని అన్నారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుపుకునే ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రజలు ఏకమై కేంద్రాన్ని నిలదీసి దేశాన్ని రక్షించుకొవాలని ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 16న జరిగే సమ్మె, బందును విజయవంతం చేయాలని కోరారు. విపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు ఏపూరి బ్రహ్మం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కంచర్ల జమలయ్య,జి.నగేష్, కందగట్ల సురేందర్, లిక్కి బాలరాజు, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఫహీమ్, సారంగపాణి, ముద్దా బిక్షం, అమర్లపూడి రాము, జాటోతు కృష్ణ, మోతుకూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక దాడులకు గురైన బాధితులకు బాసటగా నిలుస్తుంది భరోసా కేంద్రం





– వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలబాలికలకు భరోసా కేంద్రం ఆసరాగా నిలుస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.జనగామ జిల్లా కేంద్రంలో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పోలీస్ డిజీపీ రవి గుప్తాతో అడిషనల్ డిజీపీలు షికా గొయల్,మహేష్ భగత్ తో కల్సి వర్చువల్ ద్వారా జనగాంలో నూతనంగా నెలకొల్పబడిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య మరియు డిసిపీ సీతారాం తో కల్సి శిలా ఫలాకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఈ భరోసా కేంద్రం పనితీరును తెలియజేస్తూ లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుంది.ఇందులో భాగంగానే భాదితులకు న్యాయపరమైన సహకారంతో పాటు వైద్య,ఆర్థిక సహకారాన్ని అందించబడుతుంది.వీటితో పాటు బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది.అవసరంనుకుంటే బాధితులకు భరోసా కేంద్రంలో ఆశ్రయం కల్పించబడటంతో పాటు బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారన్ని అందించడం జరుగుతుంది.ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బంది తో పాటు ఇతర సహాయ సిబ్బందికి సంబందించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారని,ముఖ్యంగా బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేకుండా బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య,డీసీపీ సీతారాం,ఏసీపీ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు,జనార్దన్ రెడ్డి,కృష్ణ తో పాటు వెస్ట్ జోన్ కు చెందిన ఇన్స్ స్పెక్టర్లు,సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు,ఎస్.ఐ లు, %శ్రీ%భరోసా కేంద్రం సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనపై అవగాహన




– జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ఈ నెల 12న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం,అలాగే 19న మాప్ అప్ డే సందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్ ఐఏఎస్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈ నులి పురుగుల నిర్మూలనకు ఆ రోజున మాత్రలు వేయనున్నారన్నారు.ఈ మాత్రలు అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు,కళాశాలల పిల్లలకు ఇస్తారన్నారు.1 నుంచి 2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్ర (కరిగించి),2 నుంచి 3 సంవత్సరాల చిన్నారులకు 1మాత్ర (కరిగించి) అదే విధంగా 3 నుంచి 19 ఏళ్ల పిల్లలకు 1 మాత్ర (నమిలి మింగుట) వేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో శ్రీదేవి, డిప్యూటీ డీఎంహెచ్వో భాస్కర్,డీడబ్ల్యూవో జె.జయంతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ పోరాట సమితి కి అనుబంధ వికలాంగుల సంఘం : జిల్లా ప్రధాన కార్యదర్శిగా .తప్పెట మన్యం

ప్రజా గొంతుక మహబూబ్నగర్



ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ%శీ%గా వికలాంగుల విభాగ సంఘాన్ని ఏర్పాటు చేసి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షునిగా మిద్దె నాగరాజు. జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట మన్యం .ఉపాధ్యక్షుడిగా ఎం రమేష్ ను ఎన్నుకొన రాష్ట్ర అధ్యక్షులు పాలమూరు కృష్ణయ్య అధ్యక్షతన నియామాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర సంఘానికి ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఎస్సీ ఎస్టీ, బీసీల రిజర్వేషన్ కి, సంక్షేమానికి, అభ్యున్నతికి పెద్దపీట వేయాలని, ఎస్సీ ఎస్టీ బీసీ లు అభివృద్ధికి ఎంతో దూరంలో ఉన్నారని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని,నేటికీ విద్యార్థులు చదువుకు నోచుకోవడం లేదని ఆర్థిక పరిస్థితి దృష్ట్యా బడికి పంపకపోవడం ఒక కారణంగా చెప్పవచ్చని చెప్పారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పాలమూరు కృష్ణయ్య, తెలిపారు.

## విజయసాయి రెడ్డి పై ఫిర్యాదు చేసిన కొమ్మూరి ప్రతాపరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యలపై విజయసాయిరెడ్డి పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామ డీసీపీ సీతారాం కి పిర్యాదు చేశారు.పిర్యాదు అందించిన జనగామ జిల్లా ముఖ్య నాయకులలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్,పట్టణ మాజీ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి,లీగల్ సెల్ సెక్రటరీ ఆలేటి సిద్ధి రాములు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి,పట్టణ మహిళా అధ్యక్షురాలు కౌన్సిలర్ జక్కుల అనిత వేణు,బొట్ల నర్సింగరావు,లింగాల నర్సిరెడ్డి ,నూకల బాల్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కామిని జయ శ్రీనివాస్,అండాలు, మున్ని బేగం,తోట లావణ్య,బృంగి భాస్కర్, మచ్చ ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ మంగసత్యం,గంధమల్ల కమలాకర్, జనార్ధన్,గాజే అనిల్,లింగాల వెంకట రాం రెడ్డి,వంగపల్లి శ్యామ్,మిద్దెపాక స్టాలిన్, తదితరులు ఉన్నారు.

## ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణి



పెద్దవంగర ఫిబ్రవరి 6(ప్రజా గొంతుక )

పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూత్తినేని సోమన్న,ఎండీ ముక్తార్ పాషా ఆధ్వర్యంలో ఝన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఝన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ నుండి గ్రామం లో చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్,ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్ పెద్దగాని సోమయ్య,మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్,పెద్దగాని సోమయ్య,చెరుకు సత్యం,సంపత్,మచ్చ వెంకన్న శీలం హరిత,మంజుల, అండాలు,కన్నె సతీష్,కన్నె సంతోష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్మెట్ట లో గావు చలో బస్తీ ఛలో అభియాన్

ప్రజా గొంతుక న్యూస్/నర్మెట్ట:



పేదల సంక్షేమం మహిళా సాధికారత భద్రత అంతర్గత బాధ్యత సాంస్కృతిక పునరుద్ధరణ విదేశాల్లో దిశగా దేశ గౌరవాన్ని పెంపొందించడం వంటి రంగాల్లో అసాధారణ అభివృద్ధి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపితోనే సాధ్యపడిందని "గావు చలో బస్తీ ఛలో అభియాన్" నర్మెట్ట మండల కో కన్వీనర్ బొల్లం అవినాష్ అన్నారు.మంగళవారం నర్మెట్ట మండలం కన్నెబోయిన గూడెం,దారవత్ తండాలో వారు పర్యటిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు,స్మశాన వాటికలు,పల్లె ప్రకృతి వనాలు,రైతు వేదికలు,సెగ్రిగేషన్ శెడ్స్,ఉపాధి హామీ పనులు,ఉజ్వల గ్యాస్ ద్వారా లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ లు ఇవ్వడం,గ్రామ పంచాయతీ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నడుస్తుందని అన్నారు.అదే విధంగా స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి వారి సమస్యలు తెలుసుకోని,గ్రామానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల వివరాలు తెలుసుకోవడం జరిగింది.కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి బిజెపి కార్యకర్తలపై ఉందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు దారవత్ దేవేందర్,గోరంతల వెంకటేష్,అర్జున్,వెంకటేష్,నవీన్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**– బాల్క సుమన్ వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**–డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

సోమవారం నాడు మంచిర్యాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని చెప్పు చూపిస్తూ కొడతానని చెప్పిన బాల్క సుమన్ వ్యాఖ్యలకు నిరసిస్తూ మంగళవారం జనగామ పట్టణ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం పెద్ద ఎత్తున బాల్క సుమన్ మరియు టిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,కల్వకుంట్ల తారకరామారావు, హరీష్ రావు చిత్రపటాన్ని చెప్పుల దండేసి ఊరేగించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా లో దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఎప్పుడైనా ఎక్కడైనా అనవసర వ్యాఖ్యలు చేస్తే అసభ్యకరమైనటువంటి వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊరుకోమని అన్నారు.55 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలను అమలు చేసి తెలంగాణ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా మిగిలిపోయే ప్రజా నాయకుడిగా ప్రజాధరణ పొందుతుంటే ఎన్నికల్లో రానున్న కాలంలో బారాస పార్టీ మనుగడ కోల్పోతుందని కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.మరొక్కసారి కాంగ్రెస్ పార్టీని గానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గాని ఏ రోజు తక్కువ చేసి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని బారాస ను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.ఈ సందర్భంగా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసి చెప్పు చూపించినటువంటి బాల్క సుమన్ ఒక గౌరవప్రదమైనటువంటి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తిని అవమానపరిచినందుకు చట్టపరంగా తగు విచారణ జరిపి తనని వెంటనే శిక్షించాలని ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ మాజీ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి,వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్,

లీగల్ సెల్ సెక్రటరీ ఆలేటి సిద్ధి రాములు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి,పట్టణ మహిళా అధ్యక్షురాలు కౌన్సిలర్ జక్కుల అనిత వేణు,మండల అధ్యక్షురాలు కాముని జయ



శ్రీనివాస్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జాఫర్ షరీఫ్,అజారుద్దీన్,కౌన్సిలర్ లు గాదేపాక రామచంద్రం,రామగళ్ళ విజయ్,బొట్ల నర్సింగరావు, లింగాల నర్సిరెడ్డి,ధర్మ గోవర్ధన్ రెడ్డి,చెంచారపు కరుణాకర్ రెడ్డి,పిట్టల సతీష్,నూకల బాల్ రెడ్డి,పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు బంద్రు సిద్ధులు,గొలుసుల దుర్గేష్,సంకటి యాదగిరి,మోర్తాల ప్రభాకర్,జాయ మల్లేష్,ఆకుల లక్ష్మణ్,బిర్రు సత్యనారాయణ,కర్రె ఉదయ్,నాగరాజు,కోటనాయక్,రంగు రవి,బండారు శ్రీనివాస్, పాముకుంట్ల మధు,అజార్,

**బృంగి భాస్కర్,మచ్చ ప్రవీణ్,మాజీ కౌన్సిలర్ మంగసత్యం,దాసరి శేఖర్,**

గాజే అనిల్,బక్క శ్రీను,లింగాల వెంకట రాం రెడ్డి,తొట్టె నరేందర్, ధర్మేంధర్,గంధమల్ల కమలాకర్, జనార్ధన్,వంగపల్లి శ్యామ్,మిద్దెపాక స్టాలిన్,గాదేపాక ప్రసాద్,గిరి,బక్క ప్రవర్ధన్,జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రకాష్ యాదవ్,జనగామ జిల్లా మరియు పట్టణ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు,మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కొమ్మూరి యువసేన,ఎన్.ఎస్.యూ.ఐ,అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కలిసిన జనగామ ప్రింట్ మీడియా సభ్యులు



**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామలో ఏర్పడినటువంటి ప్రింట్ మీడియా అసోసియేషన్ సభ్యులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అభినందించారు.ప్రింట్ మీడియా అసోసియేషన్ యొక్క ఇబ్బందులు,కావలసిన మౌలిక సదుపాయాలు,కల్పించేందుకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ సానుకూలంగా స్పందించినట్లు సభ్యులు తెలిపారు.జనగామ ప్రింట్ మీడియాకు సంబంధించి ఉన్నటువంటి సమస్యలను వినతి పత్రంగా అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా పట్టణ అధ్యక్షులు తాడూరి సంతోష్ రాజు,కార్యదర్శి బచ్చు విశ్వనాథ్,గౌరవ అధ్యక్షులు నంద లక్ష్మణ్,సోషల్ మీడియా ఇంచార్జ్ గన్ను కార్తిక్,ఖలీల్,పాము ప్రభాకర్,మనోజ్,మణి,తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం చెల్లించాలి – యాసారపు కరుణాకర్



**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ జిల్లా వ్యాప్తంగా లో పెండింగ్ లో ఉన్న పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని జనగామ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి యాసారపు కరుణాకర్ అన్నారు.2వ రోజు రిలే నిరాహారదీక్ష సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ గత సంవత్సరం మార్చ్ ఏప్రిల్ నెలల్లో కురిసిన వడగండ్ల వర్షాలకు జనగామ జిల్లా లో నర్మెట్ట,బచ్చన్నపేట,తరిగొప్పుల జనగామ రూరల్,కొడకండ్ల దేవరుప్పుల,పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్,చిల్పూర్,లింగాల ఘన్పూరం మరియు జఫర్గడ్ మండలాలలో సుమారు 42 వేల ఎకరాలలో పంట నష్టం జరిగి 26 వేల మంది రైతులు చేతికి వచ్చిన పంట రాలిపోయి తీవ్రంగా నష్టపోయారు అని అన్నారు.గత ప్రభుత్వం ఎకరానికి 10 వేల రూపాయలు నష్ట పరిహారం ఇస్తాము అని ప్రకటించి ఇవ్వలేదని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో అయిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సామాజిక ఉద్యమకారుడు సీసా శ్రీధర్ గౌడ్ సంఘీభావం తెలుపుతూ పార్టీలకు అతీతంగా రైతుల శ్రేయస్సు కోసం చేస్తున్న దీక్షలో రైతులు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సలహాదారుడు తాళ్లపల్లి శివరాం గౌడ్,రైతులు గాజుల నర్సింహులు యాదవ్,చెరుకూరి శ్రీ శైలం యాదవ్,చెరుకూరి మహేందర్ యాదవ్,గాజుల రాజు యాదవ్,సాంబరాజు జంపన్న,మునిగే నాగరాజు,ముక్క శివకుమార్ యాసారపు రమేష్, బాలగొని పర్శరాములు గౌడ్, గాజులపాటి విరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మోడీ పథకాలను తీసుకెళ్లండి-మరోసారి మోడీ ప్రభుత్వాన్ని గెలిపించండి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

**"గావ్ ఛలో–ఘర్ ఛలో" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య**

**షాద్ నగర్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించి ఏబి కాంప్లెక్స్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ అధ్యక్షతన షాద్ నగర్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, వెంకటేష్ గుప్త, వంశీ కృష్ణ, మోటే శ్రీనివాస్, అసెంబ్లీ విస్తారక్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

**నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...**

బిజెపి దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న "గావ్ ఛలో–ఘర్ ఛలో" కార్యక్రమంలో భాగంగా గత పదేళ్లలో మోడీ దేశంలోని నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాలలో ఇంటింటికి తీసుకెళ్లాలని అన్నారు.దేశ అభివృద్ధి, పేదల అభివృద్ధి, రైతుల సాధికారత బిజెపి తోనే సాధ్యమని, కాబట్టి మరోసారి మోడీ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. మోడీ ప్రభుత్వం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, వందే భారత్ రైళ్లు ఇలా తెలంగాణలో అనేక అభివృద్ధి పనులు చేసారని అన్నారు.

మరో సారి అవకాశం ఇస్తే రాబోయే ఐదేళ్లలో వెయ్యి సంవత్సరాలకు గుర్తుండిపోయే పాలనను అధిస్తానని మాట్లాడిన మోడీ గ్యారంటీని గుర్తుచేసారు.



మరియు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 20న ప్రారంభమయ్యే నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, నల్గొండ పార్లమెంట్ ల క్లస్టర్ యాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ...గత పదేళ్లలో మోడీ నాయకత్వంలో దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని అన్నారు.

గత ఎన్నికల్లో తెలంగాణలో నాలుగు ఎంపీ సీట్లను గెలిపిస్తేనే, తెలంగాణ అభివృద్ధి పనులకు 9లక్షల కోట్ల పై చిలుకు మోడీ ప్రభుత్వం ఖర్చు చేసిందని, ఈసారి 10 కి పైగా గెలిపించాలని అన్నారు.దేశం అభివృద్ధి మోడీ ప్రభుత్వం తోనే సాధ్యమని చెప్పుకొచ్చారు .

ఈ సమావేశంలోమండల అధ్యక్షులు దొడల వెంకటేష్ యాదవ్, బోయ కురుమయ్య, కొమరబండ శ్రీశైలం ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు వివిధ మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ ఒళ్లు దగ్గర పెట్టుకో.. సంస్కారం గురించి నువ్వా మాట్లాడేది..?'

**– మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న**



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :–**

బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బాగోదని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.మంగళవారం ఆమె నివాసంలో మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ చెన్నూరు బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్కన్ సుమన్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాటలు మర్యాదగా రానివ్వు.. లేదంటే ఒళ్ళు పగలడం కాయమని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న హెచ్చరించారు. మా నాయకుడిని చెప్పుతో కొట్టేంత దమ్ముందా నీకు అని ప్రశ్నించారు. సంస్కారం అడ్డు వస్తుందని అంటున్నవ్.. అసలు నీకు ఏం సంస్కారం ఉందని ఈ నిరసన ద్వారా నిలదీస్తున్నామన్నారు. ఒక నాయకుడివై ఉండి రాష్ట్ర సీఎంను పరుష పదజాలంతో తిట్టడం నీకు ఎంత సంస్కారం కాదన్నారు. అందుకే ప్రజలు మీ సంస్కారాన్ని చూసి నీకు, మీ పార్టీకి మంచి బుద్ధి చెప్పారని నాయకులు ఎద్దేవా చేశారు. సంస్కారం లేని నువ్వా..మా రేవంత్ రెడ్డి గురించి మాట్లాడేదిని నిప్పులు చెరిగారు. బాధ్యత మరచి మాట్లాడిన నిన్ను ఏ చెప్పుతో కొట్టాలని ఆరోపించారు. బిడ్డ సుమన్ రేవంత్ రెడ్డి పై కారు కూతలు కూస్తే కారం పోసి కొడతామని వార్నింగ్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే బాల్క సుమన్ను రాష్ట్రంలో తిరగనివ్వమని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న హెచ్చరించారు.

## గ్రామ కార్యదర్శిని తక్షణమే సస్పెండ్ చేయాలి



**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద నరేష్**

**ప్రజా గొంతుక శాయంపేట 06/02/24**

మండలంలోని పెద్ద కొడపాక గ్రామంలో నీటి వసతులు సరిగా లేక తాగునీటి ఇబ్బందులు ఎక్కువగా ఎదురవుతున్నందువలన కాలి బిందెలతో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన చేపట్టారు ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గ్రామంలో కుళాయిలు సరిగా లేక గ్రామ కార్యదర్శి పట్టించుకోక తాగునీటి సమస్య ఎక్కువగా ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దీనికి ముఖ్య కారణం గ్రామ కార్యదర్శి కావున అతనిని తక్షణమే సస్పెండ్ చేయాలని నిరసన చేపట్టామని మాట్లాడారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు పాల్గొన్నారు

## బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**ముఖ్యమంత్రిపై అనుచిత వాక్యాలు చేసిన**

**బాల్క సుమన్ తన వాక్యాలను వెనక్కి తీసుకోవాలి**

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్/ శాయంపేట /06/02/24**

పెద్దపల్లి మాజీ ఎంపీ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు మంచిర్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ కార్యకర్తల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వీడు ఆవుల గాడు, పాగల్ గాడు, చెత్త నా కొడుకు, ఒరేయ్ నా కొడకా ,బిడ్డ ఖబర్దార్, అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెప్పు చూపించినటువంటి తెలివి లేని దద్దమ్మ పెద్దవారితో మాట్లాడేటప్పుడు అసభ్యకరమైన మాటలు మాట్లాడుతూ బలిసిన మాటలు మాట్లాడుతూ పిచ్చి లేసిన కుక్కలాగా మాట్లాడడం జరిగింది అని అన్నారు మండలంలోని చౌరస్తాలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది . ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ టిఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు బాల్క సుమన్ అడ్డు అదుపు లేకుండా ఇష్టారాజ్యంగా బెదిరింపులకు పాల్పడుతూ దౌర్జన్యాలు గుండాయిజాలు చేస్తూ భూ అక్రమాలు చేస్తూ అక్రమ కేసులు పెట్టినటువంటి బాల్క సుమన్ ఇప్పటికి కూడా అవే ప్రవర్తన పెద్ద చిన్న లేకుండా మాట్లాడే అటువంటి ప్రవర్తన మార్చుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నువ్వు ఎక్కడ కనపడ్డ మా కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా సోదరిమణులు, నిన్ను పిచ్చికుక్కని కొట్టినట్టు ఊరికించి కొడతారని అన్నారు. సకల జనులు ధర్నాలు రాస్తారోకోలు వంటావార్పు కార్యక్రమాలు చేసి తెలంగాణ తీసుకు వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి నమ్మ పలికినటువంటి కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు, కవిత ,బాల్క సుమన్ తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చొని తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల 50 వేల కోట్లు అప్పుచేసి ప్రజలను అదో గతి చేసి ఈరోజు సిగ్గు లేకుండా, ప్రజా నాయకుడు ప్రజా పాలన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బిడ్డ బాల్క సుమన్ నువ్వెక్కడ కనబడ్డ ప్రజలందరూ కొట్టుతారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ . మాజీ.ఎమ్మెల్యే బాల్క సుమన్ మీద కఠినమైన చర్యలు తీసుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 5**

**వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి**



రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద చేసినా వ్యాఖ్యలు టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమ వెంటనే.వెనక్కి తీసుకొని తెలంగాణ సమాజానికి భహిరంగ క్షమాపణ చెప్పాలనీ వలిగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకల కిష్టయ్య మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మీద చెన్నూరు మాజీ శాసనసభ్యుడు బాల్క సుమన్ చేసినటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా కడిస్తున్నాం. అన్నారు. ముఖ్యమంత్రి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసీఆర్ పెంపుడు కుక్క బాల్క సుమన్, అని,

ఈ సందర్భంగా ఆయన.మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద చేసినటువంటి అహంకారపూరిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని యావత్ తెలంగాణ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ నిరుద్యోగ పక్షాన ఏనాడు మాట్లాడని ఈ బానిస సుమన్ నేడు రేవంత్ రెడ్డి ని పట్టుకుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సబబు కాదని ఇలాంటి వ్యాఖ్యలతో రాజకీయం చేస్తే ఎక్కడ దొరికితే అక్కడ భరిత పూజా తప్పదని ఆయన.హెచ్చరించారు.

## ఆందోల్ మైసమ్మ దేవాలయం హుండీ లెక్కింపు



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిదిలో ఉన్న దండుమల్కాపురం గ్రామానికి చెందిన దేవాదాయ ధర్మాదాయ శాఖ. శ్రీ అందోల్ మైసమ్మ దేవస్తానమునకు భక్తులు హండిలలో సమర్పించిన కానుకలను లెక్కించగా 134 రోజులకు గాను 14 లకల 607 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు తెలిపారు.ఇట్టి హుండీ లెక్కింపు కే మహేందర్ కుమార్ సహాయ కమిషనర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా పర్యవేక్షణలో జరిగింది.ఇట్టి కార్యక్రమంలో దేవాలయ అర్చక సిబ్బంది దుర్గా శివశక్తి సాయి సేవా సమితి జి నరేష్ ఎ పి జి వి బి మల్కాపూర్ బ్రాంచ్ క్యాషియర్ మరియు పోలీస్ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పీరంపల్లి జంగయ్య**



**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పీరంపల్లి జంగయ్య పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనవసరంగా నోరు పారేసుకుని మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోకపోతే నువ్వు చూపించిన చెప్పుతో నిన్నే కొట్టవలసి వస్తుంది జాగ్రత్త అని హెచ్చరించారు.ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి హొదాలో ఉన్న రేవంత్ రెడ్డిని పట్టుకొని చెప్పుతో కొడతాను అనడము సరికాదని అన్నారు. మత అహంకారంతో పిచ్చివాడిలాగా నువ్వు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ నుండి ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా నువ్వు ఒక్క విషయం గుర్తుంచుకో చెప్పులు అందరికాళ్ళకు ఉంటాయి వాటిని ఉన్నచోటే ఉంచాలి అనే ఇంగీత జ్ఞానం లేదా అని హెద్దెవా చేశారు.వాటిని అనవసరమైన విషయాలకు వాడి నువ్వు ఒక్క చెప్పు చూపిస్తే తెలంగాణలో ఉన్న కోట్లాది మంది కాంగ్రెస్ అభిమానుల చెప్పులు నీ మీద పడతాయని మాత్రం మర్చిపోకు బిడ్డ.ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు.వెంటనే మర్యాదగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని హెచ్చరించారు.

## ప్రమాదాలను అరికట్టేందుకు గుంతలను పూడ్చి మానవత్వం చాటుకున్న ఎస్ఐ సైదులు



**ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:**

ఇటీవల కూలీల ఆటో రోడ్డు ప్రమాదానికి గురైన సంఘటన తెలిసిన విషయమే డిండి మండలం టి గౌరారం స్టేజ్ దగ్గర రోడ్డు బాగా లేకపోవడం గుంతలు మయంగా మారడంతో వాహనాలు రోడ్డు ప్రమాదాలకు గురి అవుతుండడంతో ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను దగ్గర ఉండి పూర్తి చేయిస్తున్న ఎస్ఐ సైదులు అనంతరం రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్యాచ్ వర్క్ పనులను చేయించడంతో ప్రమాదాలను అరికట్టినందుకు గ్రామ ప్రజలు ఎస్సై సైదులుకు కృతజ్ఞతలు తెలిపారు.

## లింగేశ్వరునికి ఘనంగా పూజలు



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం.మంగళవారం రోజున చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని నూతన శివాలయంలో శివ దీక్ష చేస్తున్న స్వాములకు కొయ్యడ శేఖర్ ప్రవళిక దంపతులు అన్న ప్రసాదములు అందజేయడం జరిగినది.అలాగే శివాలయంలో ఉన్న లింగేశ్వరునికి పూజలు నిర్వహించారు.శేఖర్ మాట్లాడుతూ స్వాములకు అన్న ప్రసాదములు మా ద్వారా అందించినందుకు చాలా ఆనందం మరియు శివయ్య ఆశీస్సులు మాకు ఎల్లవేళలా ఉండాలని అందరినీ చల్లని చూపుతో చూస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఆదిమూలం శంకర్ స్వామి బండిస్వామి వెంకటరమణ తిరుమల దాస్ రాములు నరసింహా సాయి సురేందర్ విఘ్నేష్ అర్చకులు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కా సుమన్ నోరు అదుపులో పెట్టుకో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు. పాలమూరు కృష్ణ

**ప్రజా గుంతక ప్రతినిధి/ మహబూబ్నగర్**



మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పాలమూరు కృష్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిచెప్పుతో కొడతానని అనడం దొరల బానిసత్వానికి ఇది నిదర్శనంబాల్కన్ సుమన్ దొరలకు బానిసగా ఉండి మాట్లాడుతున్న బాల్క సుమన్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు బాల్క సుమన్ అధికారం పోయిందని బాధతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడి న బాల్కన్ సుమన్ పై చర్యలు తీసుకోవలి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకట్ లక్ష్మి నాగరాజు బాలకృష్ణ పాల్గొన్నారు.

## బాల్క సుమన్ వెంటనే సీఎం రేవంత్‌కి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు సదుల వినయ్ డిమాండ్**

**ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు సదుల వినయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. బిడ్డ బాల్క సుమన్ నువ్వు చెప్పులతో కొడతా అంటే నిన్ను మేము బూట్లతో తంతాం రేవంత్ రెడ్డి మీద చేసిన అనుచిత వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకుని ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ పోల్కం శివ, సంజయ్, సంతోష్ పాల్గొన్నారు.

## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు కరపత్రం విడుదల

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

ప్రభుత్వ డిగ్రీ కోరుట్ల ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కరపత్రము డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కూమారు విడుదల చేసారు. ఇట్టి సందర్భంగా కళాశాల ప్రన్సిపాల్ నీలి వాసవి మాట్లాడుతూ... ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అలాగే వివిధి రంగాలలో ఉద్యోగాలు పొందుటకు ఈ కోర్స్ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఆంగ్లవిభాగం అధిపతి డా౹౹మామిడి రాజశేఖర్ కోర్సు ప్రాముఖ్యతను వివరించారు. అందరు



దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తోటి అద్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ పై పరిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**పరిగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమన్న పరశురాం రెడ్డి**

**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**


పరిగి నియోజకవర్గ, పరిగి పోలీస్ స్టేషన్లో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై పరిగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమన్న పరుశురాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వడం జరిగింది,

వెంటనే పరిగి ఎస్ఐ సత్యనారాయణ బల్క సుమన్ పై కేసు నమోదు చేశారు, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద చేసినా వ్యాఖ్యలు టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమ వెంటనే.వెనక్కి తీసుకొని తెలంగాణ సమాజానికి భహిరంగ క్షమాపణ చెప్పాలనీ పరిగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమన పరుశురాం రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మీద చెన్నూరు మాజీ శాసనసభ్యుడు బాల్క సుమన్ చేసినటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా కడిస్తున్నాం. అన్నారు. ముఖ్యమంత్రి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసీఆర్ పెంపుడు కుక్క బాల్క సుమన్, అని,

ఈ సందర్భంగా ఆయన.మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద చేసినటువంటి అహంకారపూరిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని యావత్ తెలంగాణ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ నిరుద్యోగ పక్షాన ఏనాడు మాట్లాడని ఈ బానిస సుమన్ నేడు రేవంత్ రెడ్డి ని పట్టుకుని ఇష్టం వచ్చినట్టు





మాట్లాడడం సబబు కాదని ఇలాంటి వ్యాఖ్యలతో రాజకీయం చేస్తే ఎక్కడ దొరికితే అక్కడ భరిత పూజా తప్పదని ఆయన.హెచ్చరించారు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించండి...



**కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన కాలనీవాసులు**

**ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల**

కోరుట్ల పట్టణ 29వ వార్డు ఎల్ఐసి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి మిషన్ భగీరథ పైప్లైన్ కోసం తవ్విన తవ్వకాల్లో రోడ్డు పూర్తిగా ధ్వంసమైపోయి టూ వీలర్ కూడా ఆ రోడ్డు గుండా వెళ్లలేని పరిస్థితి ఉంది దీనివలన ఎల్ఐసి కాలనీవాసులు అలాగే అదే ప్రాంతంలో పలు ఆసుపత్రులకు వచ్చిపోయే రోగులకు చాలా ఇబ్బందికరంగా మారింది కావున వెంటనే ఇట్టి రోడ్డు మరమ్మతులు చేపట్టి కాలనీవాసుల ఆసుపత్రులకు వచ్చి పోయే రోగుల ఇబ్బందులు తొలగించాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు బీసీ సంక్షేమ శాఖ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణతో కలిసి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాచకొండ చందు లక్ష్మణ్ సత్యం సాయి క్యాతం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 23 సంవత్సరాల తర్వాత కలుసుకున్న 10వ తరగతి పూర్వ విద్యార్థులు

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**2000 -2001 సంవత్సరపు 10వ తరగతి బ్యాచ్**

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**



మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ చౌడాపూర్ హైస్కూల్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు(2000-2001 సంవత్సరపు పదవ తరగతి బ్యాచ్) 23 సంవత్సరాల తర్వాత కలుసుకొని తాము చదవుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి చదువు చెప్పిన ఉపాధ్యాయులకి పూర్వ విద్యార్థులు పూలదండ,శాల్వాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మాట్లాడుతూ చదువు చెప్పిన గురువు దేవుడితో సమానమని తను వెలుగుతూ ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ఉపాధ్యాయులు వృత్తి. ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాలు,వాళ్లు నేర్పిన క్రమశిక్షణ వాళ్ల తాము ఒక ఉన్నత స్థాయిలో నిలవడం జరిగిందని పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తెలియజేయడం జరిగింది. పాఠశాలలో కలిసిన క్షణాలు గడిచిన రోజులు జీవితాంతం గుర్తింపు ఉండి పోతాయి అని తెలియజేయడం జరిగింది.2000- 2001 పదవ తరగతి బ్యాచ్ 23 సంవత్సరాలు తర్వాత కలిసినందుకు చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.

## నులిపురుగులను నివారించాలి



**ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం**

**వైద్యాధికారి మాధురి, సిహెచ్వో చంద్ర ప్రకాష్**

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్లమండల ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆశకార్యకర్తలకు అంగన్వాడీ టీచర్స్ కు,ఆసుపత్రి సిబ్బంది, సూపర్వైజర్లకు వైద్యాధికారి డాక్టర్ మాధురి సిహెచ్వో చంద్ర ప్రకాష్ ఒక రోజు శిక్షణ శిభిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12 న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అంగాన్వాడి సెంటర్స్ లో ప్రభుత్వ స్కూల్స్ లలో కాలేజ్ లల్లో ప్రైవేట్ స్కూల్స్ కాలేజెస్ లలో ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడం జరుగుతుందని అన్నారు.1 నుండి 2 ఇయర్స్ పిల్లలకు సగం టాబ్లెట్స్ 3 నుండి 19 ఇయర్స్ పిల్లలకు ఒక టాబ్లెట్ అన్నం తిన్న తరువాత మధ్యాహ్నం వేయాలని సూచించడం జరిగింది.కులకచర్ల చౌడపూర్ రెండు మండలాల్లో కలిపి మొత్తం 14,119 మంది పిల్లలు ఉన్నారని, వీరిలో ఆడపిల్లలు 7,064 మంది,మగపిల్లలు 7,055 మంది ఉన్నారని తెలిపారు.

ఈ టాబ్లెట్స్ వేసుకోవడం వల్ల రక్తహీనత నుండి బయట పడటం, చదువు పట్ల ఏకాగ్రత కల్పించడం, పోషకాహర లోపం నుండి బయటపడటం, ఆకలి కావడం, మొదలగు లాభాలు కలుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుండి వచ్చిన లెప్రాసి ఆఫీసర్ హరిత,రత్నలత,సూపర్వైజర్స్ విజయలక్ష్మి,యాదమ్మ,స్టాఫ్ నర్స్ ఫాతిమా,హెల్త్ అసిస్టెంట్స్ వెంకటయ్య,అంజు, సుజాత, రత్నమ్మ,వెంకటమ్మ,జంగమ్మ, సుజాత, మంగమ్మ,భారతమ్మ, శ్రీలత, జ్యోతి,మైబమ్మ,ఫార్మసిస్ట్ రమేష్,నవీన్, ప్రశాంత్,శ్రీనివాస్, లింగమ్మ పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం

**ప్రజా గొంతుక గద్వాల టౌన్........**





. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణ భార్గవి దంపతుల వివాహ వార్షికోత్సవం, హరికృష్ణ దంపతుల అన్న సమర్పణ సందర్భంగా నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది.దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరపున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిది శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3116 రూపాయలు చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

## భారీ వాహనాలతో చలో సిద్దిపేట...

# మైనంపల్లికి గజమాలతో ఘన స్వాగతం





మనోహరాబాద్ 6ఫిబ్రవరి(ప్రజా గొంతుక)

చలో సిద్దిపేట్ కార్యక్రమంలో భాగంగా భారీ వాహనాలతో బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి దీపాదాస్ మున్సిలను రాష్ట్ర సర్పంచుల పోరం మాజీ కన్వీనర్ చిట్కుల మహిపాల్ రెడ్డి,అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డిలు ఘన స్వాగతం పలికారు.వారితో పాటు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిలు పాల్గొన్నారు.చలో సిద్దిపేట్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో వాహనాలతో బయలుదేరిన మైనంపల్లి హనుమంతరావును మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలోని బంగారమ్మ దేవాలయం వద్ద గజమాలతో ఘనస్వాగతం పలికారు.దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ అనుబంధ యూనియన్ జండాను ఆవిష్కరించి ర్యాలీని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ గెలుపుకు కృషి చేయాలి



పాపన్నపేట ప్రజా గొంతుక న్యూస్

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భాజపా గెలుపుకు కృషి చేయాలని అంతేకాకుండా అంతే కాకుండా భారతీయ జనతా పార్టీ గావ్ చలో అభియాన్ ,పల్లెకుపోదాం అభియాన్ పథకం కింద ప్రవాసి 18 కార్యక్రమాలను కోవాలని దేశంలో బీజేపీ అధికారంలోకి సర్కార్ ఉంటే ఆర్థిక వ్యవస్థలో భారతదేశం మొదటి స్థానంలో నిలుస్తుంది అని అన్నారు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 4 నుండి11 వరకుఅభియాన్ నడుస్తుంది మన తెలంగాణ రాష్ట్రంలో 5,6,7,8, తేదీలలో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థి పంజా విజయ్ కుమార్ పేర్కొన్నారు.పాపన్నపేట పట్టణ సమావేశంలో కార్యకర్తలతో కలిసి మాట్లాడారు.ఇందులో భాగంగా మాజీ మండల అధ్యక్షుడు, బీకొండ రాములు, పాపన్నపేట విలేజ్ ప్రెసిడెంట్ సుంకరి కిష్టయ్య,కనుకంటి విఠల్,కుమ్మరి మహేష్ తలారి,దుర్గయ్య మల్లంపేట్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ఆర్ ఫౌండేషన్ కృషి అభినందనీయం ....



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...

విద్యాభివృద్ధికి పిఆర్ఆర్ పౌండేషన్ సోషల్ సర్వీస్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రిన్సిపాల్ ఎ అపర్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు గణితం, సైన్స్ సబ్జెక్ట్ లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాలు ఉచితంగా పంపిణి చేసే కార్యక్రమంలో మాట్లాడారు.

పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను అందులో చదివే విద్యార్థుల భవితకు బంగారు బాట వేసే విధంగా విద్యార్థులకు చేయూతనివ్వడం శుభపరినామమని అన్నారు. ఈ సందర్భంగా పౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతారామరాజు, శ్రీనివాస్, కరుణాకర్,ఏడుకొండలు, లింగస్వామి ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ కు భారీ షాక్



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

అనుముల మండలంలో హాలియా మున్సిపాలిటీలో 8వ వార్డ్ కౌన్సిలర్ ప్రసాద్ నాయక్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారుమాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి రెడ్డి సమక్షంలో మన నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు జయవీరు కుందూరు చేతుల మీద కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,హాలియా మున్సిపాలిటీ ఫోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ ఏ సి స్పర్ష్ లెప్రసి ప్రతిజ్ఞ



ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 6/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2024 ఫిబ్రవరి 6 మంగళవారం ఆషాడే సందర్భంగా( ఎస్ ఎల్ ఏ సి ) స్పర్ష్ లెప్రసి ప్రతిజ్ఞ చేయించి అవగాహన కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ నేహా అంబ్రిన్. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ మాట్లాడుతూ ఆషాడే కార్యక్రమంలో, ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జననీ సురక్ష యోజన అవశ్యకత, మాతా శిశు మరణాలను తగ్గించాలని, ఫిబ్రవరి 12 తేదీన నుండి "నులిపురుగుల" కార్యక్రమం, మా పప్ రౌండ్ 19 తేదీన, మరియు "విటమిన్ ఏ" కార్యక్రమం, ఫిబ్రవరి 13 తేదీ నుండి 19 తేదీ వరకు జరుగుతుంది, మరియు "పల్స్ పోలియో" కార్యక్రమం, మార్చి 3 వి, నుండి 5వ, తేదీ వరకు జరుగుతుంది తెలియజేశారు. మరియు ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ శంకరమ్మ, ఇన్ఫెక్షన్ కంట్రోల్ మెజర్స్ గూర్చి వివరిస్తూ హ్యాండ్ వాష్ సెట్టింగ్స్, హ్యాండ్ హైజిన్ సగ్రిగేషన్ ఆఫ్ బయో మెడికల్ వేస్ట్, బ్లడ్ స్పిల్ మేనేజ్మెంట్, మెర్క్యూరీ స్పిల్ మేనేజ్మెంట్, గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వైద్యాధికారిని డాక్టర్, నేహా అంబ్రిన్ , హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ పూర్ణ, హెచ్ వి ప్రియదర్శిని, హెచ్ వి కవిత, ఏ ఎన్ యమ్స్, ఆశ వర్కర్లు ల్యాబ్ టెక్నీషియన్ ప్రణీత్ ,ఫార్మసిస్ట్ సుభద్ర, జూనియర్ అసిస్టెంట్ లత, రవి ఓఎస్ ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం..........



బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా నినాదాలు....
దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ హెచ్చరికలు...

**రాజాపేట, ఫిబ్రవరి 6 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు పట్ల రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించి మంగళవారం మండల కేంద్రమైన రాజాపేట లోని మహాత్మా గాంధీ కూడలి వద్ద బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, టిఆర్ఎస్ పార్టీ నేతలకు హెచ్చరికలు జారీ చేశారు. బాల్క సుమన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ నినాదాలు చేశారు. అనంతరం దిష్టిబొమ్మ దహనం చేసి మీడియా సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మెప్పు పొందేందుకు, క్యాడర్ కాపాడుకునేందుకు ఇలాంటి చౌకబారు విధానాలను బాల్క సుమన్ ఇతర బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానుకోవాలని ఇతవు పలికారు. ఎంపీ టికెట్ కోసం ఎమ్మెల్యేగా ఓడిపోయిన బాల్క సుమన్ కెసిఆర్ మెప్పు పొందేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, మహిళా మండల శాఖ అధ్యక్షురాలు నాగారం రేణుక, నమిల కేదారి, పోలోజు విజయలక్ష్మి, సంధిల బాలరాజు, లక్ష్మీ బాయి, కొక్కొండ సిద్ధులు, చల్లూరు సుధాకర్, బాల నరసయ్య, కాల్వపల్లి పాండు, సింగారం అత్తవెల్లి శ్రీకాంత్, ఫిషర్ సొసైటీ మండల అధ్యక్షులు రేపాక తిరుపతి, ఏమ్మా బీరప్ప, పుట్టపర్తిని భద్రయ్య, పెద్దోళ్ల ప్రభాకర్, కాకి రెడ్డి రమేష్, పోచయ్య, బూరుగుపల్లి మాజీ ఉపసర్పంచి వెంకటేశం, రంగ పాండు, నరిశెట్టి కనకయ్య, రామ్ గళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం రేవంత్ రెడ్డి పై సుమన్ చేసిన వ్యాఖ్యల ను ఖండించిన కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్



ప్రజా గొంతుక ఫిబ్రవరి 6 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి గడ్డం వెంకటేష్:

ములకలపల్లి మండలం జగన్నాధపురం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురభి రాజేష్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై బాల్కా సుమన్ వాడిన పరుష పదజాలాన్ని ఖండించిలని పత్రికా ప్రకటన చేశారు.ప్రతిపక్ష నాయకులు ప్రజాస్వామ్య బద్దంగా వ్యవహరించాలని బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలు వారి అహంకారానికి నిదర్శనమన్నారు తక్షణమే ఆయన మాటలు వెనక్కు తీసుకోవాలి మండిపడ్డారు.

## అనుచిత వాక్యలు చేసిన బాల్క సుమన్ ను అరెస్టు చేయాలి



– జాడి రాజేందర్, కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్

ప్రజాగొంతుక : ఫిబ్రవరి 06: చెన్నూరు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వాక్యలు చేసి, చెప్పు చూపించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని, అతనిని వెంటనే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ జాడి రాజేందర్ చెన్నూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తన అహంకార మాటలకు ప్రజలు విసుగు చెంది ఎన్నికలలో బాల్క సుమన్ ను ఓడించి ఇంటికే పరిమితం చేసినా సుమన్ తన వక్ర బుద్ధిని మనకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను రెచ్చగొట్టి వారి జీవితాలను సైతం నాశనం చేస్తున్నాడని, ఇప్పుయికైనా తన హెూదాను గుర్తుచేసుకొని, తాను చేసిన తప్పు ఒప్పుకొని బహిరంగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో జైలులో మళ్ళీ ఊచలు లెక్కించాల్సిన దుస్థితి నెలకొంటుందని రాజేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు వశీమ్, సంజీవ్, జాడి శ్రావణ్, సోదరి రాజబాపు, జనగామ శ్రీనివాస్, దూనే పోచం, తిరుపతి, జాడి ప్రేమ్ చంద్, స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొన్నాక రైతులను పట్టించుకోరా



- పత్తి కొని సీసీఐ డబ్బులు ఖాతాలో జమ చేయలేదంటూ రైతుల ఆవేదన
- రెండు నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం
- తమ పంట డబ్బులు ఇప్పించాలంటూ రైతుల వేడుకోలు

ప్రజాగొంతుక : ఫిబ్రవరి 06: చెన్నూరు

సీసీఐలో పత్తి అమ్మి రెండు నెలలు గడుస్తున్నా తమ ఖాతాల్లో అధికారులు తమకు రావాల్సిన డబ్బులు జమ చేయలేదంటూ చెన్నూరు పట్టణంలోని చెన్నూరు ప్రెస్ క్లబ్ లో కోటపల్లి మండలం సిర్సా గ్రామ రైతులు తమ ఆవేదనను వెళ్ళబుచ్చారు. తమకు రావాల్సిన డబ్బుల గురించి రెండు నెలలుగా సబంధిత అధికారుల చుట్టూ తిరుగుతున్నా వారు కల్లిబొల్లి మాటలతో దాటవేస్తూ, తమను పట్టించుకోవడం లేదన్నారు. పంట డబ్బులు అందక తీవ్ర అవస్థలు పడుతున్నామని, పంట కోసం తెచ్చిన ఋణ భారం ఓ పక్కన పెరిగిపోతోందని, ఋణ దాతలు ఇంటి ముందుకు వస్తే వారికి సమాధానం చెప్పలేని దుస్థితి నెలకొందని వారు ఆవేదన చెందారు. ఇప్పటికైనా తమ ఆవేదనను గుర్తించి అధికారులు వెంటనే తమకు రావాల్సిన డబ్బులను తమ ఖాతాలో జమ చేయాలని రైతులు కోరుతున్నారు.

## బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకోనేలా ఉన్నాయి కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

ఉద్యమ నాయకుడి గా చెప్పుకొనే మాజీ బారాస ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలంగాణ సమాజానికి చేసింది గుండు సున్న, ఎంతో మంది ఉస్మానియా విద్యార్థుల త్యాగాలని తన స్వార్థ రాజకీయాలకి వాడుకొని,దొర వ్యక్తిగత పూజ్యం ద్వారా ప్రజాప్రతినిధి అయ్యి ఇసుక దందాల మీద కోట్లు గడించిన బాల్క సుమన్ స్వయం కృషి తో మెట్టు మెట్టు ఎక్కుతూ దశబ్దాల ప్రజా సేవా ద్వారా ప్రజాలు అభిమానించి,ఆశీర్వాదించి ముఖ్యమంత్రి అయిన నాయకుడు రేవంత్ రెడ్డి అలాంటి నాయకుడిపైన చెప్పు చూపిస్తూ అసభ్య పదజాలంతో తను చేసిన అనుచిత ఆహంకారపూరిత వ్యాఖ్యలు యావత్తు తెలంగాణ సమాజం తలదించుకోనాలా ఉన్నాయి,తన తలబిరిసు వైఖరికి యావత్తు తెలంగాణ సమాజం ఈసడించుకుంటుంది బహిరంగ క్షమాపణ డిమాండ్ చేస్తుంది, రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పకుంటే తెలంగాణ సమాజంలో ఎక్కడకూడ తిరగనియం అడుగు వేయనీయం అని హేచ్చరిస్తుంది అని కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన కుమార్ అన్నారు

# గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలి

- వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

ఎవరికి కేటాయించిన గ్రామపంచాయతీలలో వారు ప్రత్యేక అధికారులు ప్రతిరోజు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అందుబాటులో ఉంటూ పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలి. అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన గ్రామపంచాయతీ ప్రత్యేక , మండల .అచంపేట డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి

హాజరైన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను ప్రత్యేక అధికారులు శ్రద్ధ పెట్టి పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు కృషి చెయ్యాలని సూచించారు. అధికారులకు కేటాయించిన గ్రామాలకు వెళ్లకుండా నిర్లక్ష్యంగా వహిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కారం చూడాల్సిన బాధ్యత మండల డివిజన్ అధికారులు పై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో భాగస్వాములై ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం, డిఎల్పివో వెంకటయ్య, జెడ్పీటీసీ మంత్రీయా నాయక్, అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



## హ్యూమన్ రైట్స్ సేవలు ఎంతో అభినందనీయంబిఎస్సై పిల్లల రాజు

**పెద్దవంగర ఫిబ్రవరి 6(ప్రజా గొంతుక )**

నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా నూతన క్యాలెండర్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై పిల్లల రాజు ఆవిష్కరించారు.మంగళవారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన సందర్భంగా ఎస్ఐ పిల్లల రాజు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని,న్యాయం బిసేవ బిమార్పు అనే నినాదంతో ప్రజలకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు,ఈ సందర్భంగా మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ప్రజల హక్కులకై నిరంతర పోరాటం కొనసాగుతుందని,ఈ దేశం మనకు ఏమి ఇచ్చిందనేది కాదు బిమనం ఈ దేశానికి ఏమి ఇచ్చాం అనేది ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుల్లపల్లి సదానందం,కందుల బుచ్చన్న,దురుసోజు రాజశేఖర్,పోలీస్ సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ,బాల్క సుమన్ దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బేషరతుగా రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఖబర్దార్ బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పిన ఇంకా మిలో మార్పు రాలేదు. మీ నాయకుల మెప్పు కోసం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోం ఖబర్దార్ బాల్క సుమన్ 12 గంటల్లోగా రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని లేని యెడల 100 చెప్పులతో నీకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమాధానం చెబుతారని హెచ్చరించారు. ముఖ్యమంత్రిని ఇష్టానుసారంగా మీ దొరల మెప్పుకోసం మాట్లాడుతున్నావు నిలో మార్పు రాకపోతే ఖబర్దార్ రాష్ట్రంలో నువ్వు ఎక్కడ తిరగకుండా అడ్డుకునే పరిస్థితి వస్తుంది. కార్యక్రమంలో పట్టణ నాయకులు గౌరీ శంకర్. రామనాథం. ఖాదర్. రాజేశ్వర్. కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొన్నారు.

# చెప్పు దెబ్బ ఏంటో చూపిస్తాం..!



## ఖబడ్దార్ బాల్క సుమన్.. నోరు అదుపులో పెట్టుకో మేకగూడ గ్రామ నాయకుడు మొహమ్మద్ బురహాన్

**ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై మేకగూడ గ్రామ నాయకుడు మొహమ్మద్ బురహన్ తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అండ్ టిఆర్ఎస్ ఓటమితో స్పృహ కోల్పోయి నోరు పారేసుకున్న బాల్క సుమన్ కు చెప్పు దెబ్బల రుచి ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఖబర్దార్ బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజల మధ్య తిరగనివ్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి ప్రజా రంజకమైన పాలన అందిస్తున్నాడని దాన్ని చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు వాగితే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకునే పరిస్థితి ఉండదని తెలిపారు.. జై కాంగ్రెస్ జై శంకరన్న

# నూతన సీఐ నరసింహారావు ను సన్మానించిన ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



**కొత్తూరు ఫిబ్రవరి 06 ( ప్రజా గొంతుక )**

కొత్తూరు పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధుల్లో చేరిన సిఐ నరసింహారావు,ఎస్సైలు జి శ్రీనివాస్,కే శ్రీనివాస్ ను మంగళవారం ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సిఐగా పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# బి ఎస్ పి మండల అధ్యక్షులు గా ఎర్ర దానయ్య ఎన్నిక

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



బహుజన్ సమాజ్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులుగా ఎర్ర దానయ్యను బి ఎస్ పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఏరుకల రాజారాం నియమించడం జరిగింది.దానయ్య మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీ మరియు మునుగోడు నియోజకవర్గం ఇంచార్జీ ఆందోజు శంకరాచారి ,ఏర్పుల అర్జున్ ,పల్లెలింగుస్వామి,నియోజకవర్గం అధ్యక్షులు సామ్రాట్ కిరణ్ ఉపాధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ సీనియర్ నాయకులు మస్క్ నరసన్న,నియోజకవర్గ కమిటీకి నాపై నమ్మకంతో నియమించినందుకు చౌటుప్పల్ మునిసిపల్ అధ్యక్షులు సుక్క లింగుస్వామి ,కత్తులనరసింహా,మండల కమిటీ మాద రమేశ్ మస్కు ఉదయ్ కొయ్యలగూడెం సెక్టార్ అధ్యక్షులు వర్కాలగణేశ్,మండల కమిటీ సభ్యులందరికీ వివిధ గ్రామాలలో ఉన్న బహుజన బంధువులందరికీ నా హృదయ పూర్వక నమస్కారాలు తెలియజేశారు..

# ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి స్థల పరిశీలన



**ప్రజాగొంతుక/న్యూస్ కీసర ప్రతినిధి:**

మేడ్చల్ జిల్లా, కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో గల వార్డ్ నెం.03 నందు సర్వే నెం.343 లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్) (యూపీ హెచ్ సి)కి కేటాయించిన స్థలమును చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, డిఎంహెచ్ఓ రఘునాథమ్ తో కలిసి పరిశీలించడం జరిగింది. వీరితో పాటు వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, కమిషనర్ రాజేందర్ కుమార్, డి ఇ ఇ సుధర్శనం రఘు పాల్గొనడం జరిగింది.

# ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి



- ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి
- పదవి లేకున్నా ప్రజలకు సేవ చేస్తా
- తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్
- సర్పంచ్ ను,పాలకవర్గాన్ని, ఎంపీపీని పూల వర్షంతో స్వాగతం పలికి సన్మానించిన గ్రామస్తులు

**కొత్తూరు ఫిబ్రవరి 06 ( ప్రజా గొంతుక )**

ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి కొనియాడారు.ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న కొత్తూరు మండలం ఎస్ బీ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ ను,పాలకవర్గ సభ్యులను,పంచాయతీ సిబ్బంది కి అభినందన సభ ఏర్పాటు చేసి వారికి గ్రామస్తులు పులమాలలు,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.గ్రామ పాలక వర్గం ఈ ఐదేళ్లలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచిందని పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ..గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన దగ్గర నుండి ఈ ఐదేండ్ల కాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేసిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు.పదవి కాలం పూర్తయిన ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి తనవంతు సహాయ సహాకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు,కో -అప్షన్ మెంబర్లు గ్రామస్థులు,యువకులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు గ్రామ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవు

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**భువనగిరి ఫిబ్రవరి 6 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:**





తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా వసతి గృహాల నిర్వహణ ఉండాలని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే వార్డెన్లను, అధికారులను హెచ్చరించారు.మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ వసతి గృహాల వార్డెన్లు, సంక్షేమ అధికారులతో ఆయన సమావేశమై వసతి గృహాల పనితీరును సమీక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా వసతి గృహాల నిర్వహణ జరుపాలని, విద్యార్థులతో స్నేహ పూర్వక వాతావరణంలో, ఆరోగ్యకరమైన విషయాలను పంచుకోవాలని, విద్యార్థులకు గార్డియన్ గా ఉన్న మీరు వెనుకబాటు ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మీరు చేసే పనిని సేవా భావంగా భావించాలని, అబ్నార్మల్ గా వున్న విద్యార్థుల పట్ల తల్లిదండ్రులకు తెలియచేసి ప్రత్యేకంగా మాట్లాడాలని, తరచూ పేరెంట్స్ మీటింగ్ నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు ఇచ్చే ఫిర్యాదుల పట్ల అలక్ష్యం చేయవద్దని, ఫిర్యాదులను విచారించాలని, విద్యార్థులలో అభద్రతాభావం కలుగకుండా చూడాలని, తీవమైన ఫిర్యాదులను అసలు తిరస్కరించకూడదని, మీ ఆధీనంలో ఉన్న సిబ్బంది, వారి ప్రవర్తనలను పరిశీలిస్తుండాలని, సాయంత్రం 5 గంటల తరువాత ఎవరినీ వసతి గృహాలలోనికి అనుమతించవద్దని, కూరగాయలు, వసతులు సమకూర్చే వారిని సైతం పగటి సమయాలలోనే అనుమతించాలని, బయటివారిని అసలు అనుమతించకూడదని తెలిపారు. కౌన్సిలింగ్ అవసరమున్న చోట ఉన్నతాఅధికారుల దృష్టికి తేవాలని, కౌన్సిలింగ్ ఇప్పించాలని, కౌన్సిలింగ్ సెషన్స్ ద్వారా విద్యార్థులలో మనోధైర్యం పెరిగేలా కృషి చేయాలని, తల్లిదండ్రులు దూరంగా ఉన్నందున మీరే వారికి ధైర్యంగా ఉన్నామనే విషయం వారికి అర్థమయ్యేలా మీ ప్రవర్తన ఉండాలని సూచించారు. అలాగే పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, వీక్ గా ఉన్న వారి పట్ల అదనపు క్లాసులు కల్పించాలని ఆదేశించారు. వసతి గృహాలలో పారిశుద్య చర్యలు పకడ్బందీగా నిర్వహించాలని, లోటు పాట్లు లేకుండా వసతులు కల్పించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, ఎస్.సి.కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్యాంసుందర్, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారి యాదయ్య, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

# శ్రీశైలం దైవదర్శనానికి వెళుతున్న బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు స్వాగతం

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-** బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు శ్రీశైలం దేవస్థానం సందర్శనకు వెళుతున్న సందర్భంలో అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని వనమాలిక గెస్ట్ హౌస్ లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వారిని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నల్లమల లోని ప్రముఖ పుణ్యక్షేత్రాల చరిత్ర. శ్రీశైలం దేవస్థానం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆరెస్ పార్టీ నాయకులు మతిస్థిమితం లేదు - ప్రభుత్వవిప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 6 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వాక్యాలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఖండించారు. మంగళవార%శీ

%యాదగిరిగుట్ట లోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఆయన రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికే సీఎం రేవంత్ పై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య...ఆరోపించారు.

కాంగ్రెస్ నేతలపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.బీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలిపారు.....ఎన్నికల ముందు ఓట్లు దండుకోవడానికే నాగార్జున సాగర్ వద్ద గొడవ సృష్టించారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చిత్తుగా ఓడిపోతుందని అన్నారు.

## కెసిఆర్ ను విమర్శిస్తే పెద్దోడివి కావు......



### ముందుగా 6 గ్యారంటీలు అమలు చేయి బిఆర్ఎస్ నాయకులు

రాజాపేట ఫిబ్రవరి 6 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

ప్రాణాలొడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ ఏర్పాటులో ఎంతో విజయం సాధించిన పెద్దమనిషి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయిని మరిచి మాట్లాడడం అవివేకమని వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ లు అన్నారు. మంగళవారం రాజపేటలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మరో మారు ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, ఎన్నికల ముందు హామీలు నెరవేర్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్లాలని, ప్రజలను ప్రక్కతోవ పట్టించే విధానాలు మానుకోవాలని హితోపలికారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, రఘునాథపురం కటకం స్వామి, గోపగాని యాదగిరి గౌడ్ తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి



కోఆప్షన్ సభ్యుడు లింగారం సురేష్ గౌడ్

పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన లింగారం సురేష్ గౌడ్ దంపతులు

హాజరైన మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్

కొత్తూరు ఫిబ్రవరి 06 ( ప్రజా గొంతుక ప్రతినిధి )

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని కోఆప్షన్ సభ్యుడు లింగారం సురేష్ గౌడ్ దంపతులు పేర్కొన్నారు. కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో కోఆప్షన్ సభ్యుడు లింగారం సురేష్ గౌడ్ దంపతులు పారిశుద్ధ్య కార్మికులను దుస్తుల అందజేసి సాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామంలో వాడలు.. వీధులు పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు సేవలందిస్తుంటారని అన్నారు. ప్రజా ఆరోగ్యంలో వారు అందించే సేవలు మరువలేని వని అన్నారు.

## కురుమ సంఘం కమిటీ ఎన్నిక



రాజాపేట, ఫిబ్రవరి 6 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

రాజపేట మండలం సోమరం గ్రామ కురుమ కుల సంఘం అధ్యక్షుల కమిటీ ఏర్పాటు మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగింది. అధ్యక్షులుగా బండ లింగయ్య, ఉపాధ్యక్షులుగా జూకంటి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా చిన్నం బాలరాజు, యువజన విభాగం అధ్యక్షులు చిన్నం స్వామి కుల సంఘ నాయకులు కుల సభ్యులు మండల కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# గృహహింస కేసులో నిందితుడికి 6 సంవత్సరాల శిక్ష మరియు 2000/- జరిమానా

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా ప్రతినిధి......

వనపర్తి ,జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని, ఐపీఎస్.పోలీస్ స్టేషన్ వీపనగండ్ల . కేసు నెంబర్ 39/ 2019 యు /సెక్షన్ 306,498-ఏ , ఐపీసీ . కోర్టు కేసు నెంబర్ (ఎస్ సి ) 229/2021.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితకె మూర్తి, ఐపీఎస్ కేసు యొక్క వివరాలు తెలుపుతూ తేదీ 26.09.2019 రోజున ఉదయం 07.30 గంటలకు ఎస్ఐకి ఒక అమ్మాయి కాల్చుకొని ఉన్నది అని తెలియగానే వెంటనే ఎస్ఐ వీపనగండ్ల గ్రామానికి వెళ్లి కాల్చుకున్న అమ్మాయి పేరు దయ్యపు శివమ్మ భర్త దయ్యాపు శివ గ్రామము వీపనగండ్ల అని తెలుపుతూ ఎందుకొరకు కాల్చుకున్నావు అని వీపనగండ్ల ఎస్సై వాహిద్ అలీ బేగ్ అడగగా నా యొక్క భర్త శివకుమార్ రోజు తాగి వచ్చి నన్ను నానా చిత్రహింసలకు గురి చేస్తున్నాడు నీవు ఎందుకు బతికి ఉన్నావు అని రోజు తిట్టేవాడు అట్టి బాధలు భరించలేక నేను ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసుకొని అంటించుకొన్నాను అని వాంగ్మూలం రికార్డు పై ఫైర్ నమోదు చేయనైనది

ఇట్టి ఫిర్యాదు క్రైం నెంబర్ 39/2019 యు ఎస్ ఉమెన్ బొర్న్స్ గా అప్పటి ఎస్ ఐ వహీద్ అలి బెగ్ ఫైర్ చెయ్యగా, ఎస్సై కేసు ఇన్వెస్టిగేషన్ చేసి ఇట్టి సెక్షన్ అల్టేశాన్ మెమో వేస్తూ గృహ హింస కేసులో వీపనగండ్ల గ్రామానికి చెందిన దయ్యపూ శివ తండ్రి రామకృష్ణ,గ్రామము వీపనగండ్ల పైన యు ఎస్ 306,498-ఏ ఐపీసీ చార్జ్ షీట్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు లో వేయడమైనది అప్పటినుండి వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఈ కేసు కేసు నడుస్తున్నది 17 సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బాలయ్య , మరియు కోర్టు కానిస్టేబుల్ రాజేందర్ సాక్షులను జడ్జి ముందర ప్రవేశపెట్టి వాదోపవాదములు విన్న ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి బి,రజిని కేసు నేరస్తునిపై నేరము రుజువు కావడంతో నేరస్తునికి అరు సంవత్సరాల శిక్ష విధిస్తూ మరియు రెండువేల రూపాయల జరిమానా విధించడం జరిగినది,

వనపర్తి జిల్లా ఎస్పీ మేడం రక్షిత కే మూర్తి ఐపిఎస్ ఆదేశానుసారం సీఐ వనపర్తి మరియు ఎస్సై వీపనగండ్ల మరియు కోర్టు వర్టికల్ ఇన్చార్జ్ ఆఫీసర్ ఏఎస్ఐ భాష సాక్షులను కోర్టులో సాక్ష్యం ఏ విధంగా చెప్పాలో మోటివేట్ చేయడం జరిగింది,నేరస్థులకు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య, తన వాదనలు వినిపించారు, కోర్టు కానిస్టేబుళ్లు రాజేందర్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ సహకరించారు,ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, ఐపిఎస్ మేడమ్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను మరియు ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్ట్ చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని అభినందించారు,

# భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

## రోడ్డు వెడల్పు బాధితులందరికీ న్యాయం జరుగుతుంది

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా ప్రతినిధి......

వనపర్తి జిల్లా కేంద్రంలోనిపెబ్బేరు మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్థానిక సంస్థల కలెక్టర్ గాంగ్వర్ ఈనెల 11, 12వ తేదీల్లో పెబ్బేరు పట్టణంలో జరిగే చౌడమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పెబ్బేరు పట్టణ మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు ను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం వనపర్తి స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డిఈ దానయ్య, లతోపాటు పెబ్బేరు పట్టణ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో పట్టణంలో పర్యటించారు.పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తా నుంచి పిజెపి సెంటర్ వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, జూనియర్ కాలేజ్ దారిని సిసి రోడ్డు చేయాలని, రోడ్డు వైండింగ్లో ఇళ్లను కోల్పోయిన బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయించాలని, కొందరు పట్టణంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారని జరిపించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలంటూ పట్టణ ప్రజలు ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలోని రోడ్డు వెడల్పులో వ్యాపార సముదాయాలను ఇండ్లను కోల్పోయిన వారిని గుర్తించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బాధితులకు సరైన న్యాయం చేస్తామని ఆయన సూచించారు

చౌడమ్మ జాతరలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు ఆర్టీసీ బస్టాండ్ పరిశీలించిన ఎమ్మెల్యే పెబ్బేరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండును మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పరిశీలించారు.బస్టాండ్ ఆవరణలో సిసి నిర్మాణం బస్టాండ్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పరుస్తామని ఆయన పేర్కొన్నారు అనంతరం ఆసుపత్రిని సందర్శించిన ఆయన జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఈ ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేసేందుకు ప్రభుత్వంతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేస్తామని ఆయన పేర్కొన్నారు ఆసుపత్రిలో ఉన్న మౌలిక ఏర్పాట్ల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినిత్యం ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యను ఆయన అడిగి



తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు వహించాలని ఆయన వైద్యులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన ఇటీవల స్టాఫ్ నర్సులుగా నియమితులైన వారిని సన్మానించారు కరాటే లో ఉత్తమ ప్రొద్దుట కనబరిచిన విద్యార్థులను సైతం ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు అనంతరం ఆయన పట్టణంలోని ప్రెస్ క్లబ్ ను సందర్శించి విలేకరులతో మాట్లాడారు గత బిఆర్ఎస్ పాలనలో ఆంధ్ర పాలకులు నాగార్జునసాగర్ నుంచి నీటిని తరలించిన ఆనాటి కేసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు పై.. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచదివ్యక్తులపై ఎమ్మెల్యే మేఘా రెడ్డి మండిపడ్డారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రండ మాటలు నేర్పింది కేసీఆర్ కదా అని అలాంటి రండ మాటలు నేడు రిటన్ గిఫ్ట్ ఇస్తున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు

ముఖ్యమంత్రిపై కాంగ్రెస్ ప్రభుత్వం గురించి అనుచితి వ్యాఖ్యలు చేస్తే బి ఆర్ ఎస్ నాయకులకు రోడ్లపై తిరిగేందుకు కూడా ఇబ్బంది ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడం ఎవరి తరం కాదని పక్కనే ఉండి బాల్కా సుమంత్ మాట్లాడించిన వనపర్తి మంత్రికి ఈ విషయం తెలియాలని ఆయన అన్నారు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కాళీ అవబోతుందని, నాయకులు కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాల్సిందిగా ఆయన హెచ్చరించారు

కార్యక్రమంలో అధికారులు, మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి స్థాయి నేతలను దుర్భాషలాడడం తీవ్ర అభ్యంతరకరమైన విషయం : డా,మొగుళ్ల భద్రయ్య మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు.



వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు: ప్రభుత్వంలో కీలక పదవులు అనుభవిస్తున్న నేతలు కూడా తమ భాషను మార్చుకోవాలని కోరుతున్నాం. భాష సహజ సుందరంగా ప్రజలను ఆకట్టుకునే విధంగా ఉండాలని సూచిస్తున్నాము. పాలక ప్రతిపక్ష స్థానాల్లో ఉండి దుర్భాషలు అసభ్య పద జాలాలతో, వినడానికి ఇంపుగా లేని భాషను వాడడం పద్ధతి కాదని తెలుపుతున్నాము. ఏదైనా సమస్యలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప, నోటికి ఏది వస్తే అది మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనంగా పరిగణించాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాము. ఈమధ్య జర్నలిజం పేరుతో మీడియా ముసుగులో కూడా దుర్భాషలు వింటున్నాం. మీడియా ఐన, ప్రజాప్రతినిధులు ఐన, ఎంత పెద్ద స్థాయిలో ఉన్న నాయకులు ఐన, ఎవరు దుర్భాషలు మాట్లాడిన న్యాయస్థానాలు ఇలాంటి వారి పట్ల సుమోటో కేసులు పెట్టి, చట్టరీత్య చర్యలు తీసుకొని ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని, న్యాయస్థానాలకు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

## సర్పంచ్ లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సర్పంచ్ లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా జనగామ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్లకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జనగామ ఎంపీపీ మేకల కళింగరాజు యాదవ్ మాట్లాతూ ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధిగా ఉండడం గొప్ప అవకాశంగా భావించాలి.ప్రజలకు సేవ చెయ్యడంలో ఉన్న ఆనందం ఆస్తులు-అంతస్థులు కూడబెట్టుకోడంలో కూడా ఉండదు అన్నారు.గడిచిన 5 సంవత్సరాల కాలంలో ఎన్నో కష్ట-నష్టాలను ఓర్చుకొని ప్రజలకు సేవ చెయ్యడంలో ముందు వరుసలో నిలబడ్డారు సర్పంచ్లు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీసిఇవో అనిల్ కుమార్,డిప్యూటీ సిఇవో వసంత,ఎంపీడీఓ త్రివిక్రమ్ రాజా,ఎంపీవో సంపత్ కుమార్,పి.అర్ ఏఇ శ్రీనివాస్,వివిధ గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శిలు,వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో బీఆర్ఎస్ నేతల హల్చల్



- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కేసు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ నేతల ఆగ్రహం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనంలో నెలకొన్న ఉద్రుత వాతావరణం
- పోలీసులు బీఆర్ఎస్ నేతల మధ్య తోపులాట

ప్రజాగొంతుక : ఫిబ్రవరి 06: చెన్నూరు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వాక్యలు చేసి చెప్పు చూపించిన కారణంగా మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయనపై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ, చెన్నూరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించారు. రోడ్డుపై బైటయించి రేవంత్ రెడ్డికి నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పోలీసులు దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా, పోలీసులకు బీఆర్ఎస్ నేతలకు మధ్య తోపులాట జరిగి, ఉద్రుత వాతావరణం చోటు చేసుకుంది. అనంతరం పలువురు బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలి, ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ రవీందర్ పేర్కొన్నారు.



# ప్రత్యేక అధికారులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/దోమ/రిపోర్టర్,కృష్ణ యాదవ్:

సర్పంచులకు ఉన్న అన్ని అధికారాలు,బాధ్యతలు, ప్రత్యేక గ్రామ పంచాయతీ అధికారులకు ఉంటాయని వికారాబాద్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కోటాజి అన్నారు.మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో దోమ మండల తాసిల్దార్ పురుషోత్తం కలిసి ప్రత్యేక గ్రామ పంచాయతీ అధికారులకు ఒరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా వచ్చిన గ్రామ పంచాయితీ రాజ్ యాక్ట్ లోని ప్రతి అంశాన్ని అధికారులు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ మేరకు అధికారులకు తగు సూచనలు చేశారు.





పారిశుద్ధ్యం నిర్వహణ

గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్యం క్రమం తప్పకుండా నిర్వహించాలి. వైకుంఠధామం,పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్లపై చెత్తను తొలగించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సేకరించాలన్నారు.

తాగునీరు అందించటం

మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందించాలి. ఎన్ని ఇళ్లకు ఎన్ని లీటర్ల నీరు అందించేది రిజిస్టర్ చేయాలన్నారు. ఎంపీఓ, ఎంపీడీఓలకు అవగాహన కల్పించాలన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

గ్రామాల్లో అనారోగ్యం బారిన పడకుండా తాగునీరు అందించే ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలన్నారు. బోరు బావులు,మురికి కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాడుబడ్డ బంగ్లాలను తొలగించాలన్నారు.

పన్నుల వసూలు

ఇళ్లు, నల్లా పన్నులను క్రమం తప్పకుండా సమయానికి వసూలు చేయాలన్నారు. అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో అవగాహన కల్పించి, గ్రామాభివృద్ధి లో భాగస్వామ్యం చేయాలన్నారు. బడ్జెట్లో 10 కేటాయించాలన్నారు. ఆదాయ వనరులను పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో దోమ మండల తాసిల్దార్ పురుషోత్తం, డిప్యూటీ తాసిల్దార్ నర్సింలు, ఎంపీడీవో జయరాం,ఏవో ప్రభాకర్ ,ఇతర ప్రత్యేక అధికారులతో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

# టైగర్ ట్రాకర్స్ పారెస్ట్ లో లిపనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు మంత్రి కొండా సురేఖ



**అటవీ ప్రాంతాల్లో కనెక్టివిటీకి ఎంత ప్రాధాన్యతనిస్తున్నామో, వన్యప్రాణుల సంరక్షణకు అంతే ప్రాధాన్యాతనివ్వాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.**

న్యూస్ వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07

మంగళవారం సచివాలయంలో తన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో స్టేట్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ ఛైర్మన్ కొండా సురేఖ అధ్యక్షతన ఏడవ స్టేట్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్, పిసిసిఎఫ్ (హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్, పిసిసిఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎం సి పర్గెయిన్, ఫీల్డ్ డైరక్టర్ లు క్షితిజ, శాంతారాం, బోర్డు అధికారులు, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆర్ అండ్ బి, పంచాయతీ, పశుసంవర్ధక శాఖ అధికారులు, బిసిఎన్ఎల్, టి ఫైబర్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలు:

మారుమూల ప్రాంతాల్లో సెల్ ఫోన్ కనెక్టివిటీని పెంచేందుకు వచ్చిన 19 ప్రతిపాదనలను స్టేట్ వైల్డ్ లైఫ్ బోర్డ్ ఆమోదించింది. కోర్ ఏరియా పరిధిలోకి వచ్చే ఐదు ప్రతిపాదనలను బోర్డ్ ఆమోదించలేదు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలతో పాటు అటవీ ప్రాంతాల్లో ఉన్న ఆవాసాలకు టి ఫైబర్ కనెక్టివిటిని కల్పించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.

కవ్వాల్ టైగర్ రిజర్వ్ కు కొనసాగింపుగా కన్సర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు ప్రతిపాదనకు స్టేట్ వైల్డ్ లైఫ్ బోర్డ్ ఆమోదం తెలిపింది. త్వరలోనే ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించారు. దీని ద్వారా కవ్వాల్ టైగర్ రిజర్వ్ తాడోబా టైగర్ రిజర్వ్ మధ్య కన్జర్వేషన్ రిజర్వ్ ఏర్పాటవుతుంది. పులుల స్వేచ్ఛగా సంచరించేందుకు కాగజ్ నగర్, ఆసిఫాబాద్ డివిజన్లలో మొత్తం 1492 చ.కి.మీ ల పరిధిలో కన్జర్వేషన్ రిజర్వ్ రూపుదిద్దుకోనున్నది.

వన్య ప్రాణుల దాడుల్లో చనిపోయిన వారికిచ్చే నష్టపరిహారాన్ని 10 లక్షలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే తీసుకున్న నిర్ణయాన్ని వైల్డ్ లైఫ్ బోర్డ్ ఆమోదించింది.

పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు నుంచి ప్రైవేట్ యాజమాన్యంలోని ఏనుగులను మతపరమైన ఊరేగింపులు, ఇతర సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకురావడానికి ఎన్ఓసి జారీ చేయాలని అభ్యర్థిస్తూ అటవీ శాఖలో అనేక దరఖాస్తులు వచ్చాయి. గత 3 సంవత్సరాలలో 50 దరఖాస్తులకు ఆమోదం లభించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రత్యేక సందర్భాల్లో ఏనుగుల వినియోగం పై త్వరలో విధివిధానాలను రూపొందించాలని మంత్రి ఆదేశించారు.

పాము కాటు వల్ల జరిగే మరణాలకు నష్ట పరిహారాన్ని వర్తింప చేయాలన్న ప్రతిపాదనల పై సమావేశంలో చర్చ జరిగింది. ఇతర రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధివిధానాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

రక్షిత అటవీ ప్రాంతాల గుండా వెళ్ళే కొత్త రాష్ట్ర, జాతీయ రహదారుల్లో యానిమల్ ప్యాసెజ్ ల నిర్మాణం పై చర్చ జరిగింది. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖలు ఈ ప్యాసేజ్ ల ఎత్తును తగ్గించాలని సూచించగా, సాధ్యాసాధ్యాలను వీలైనంత త్వరగా అధ్యయనం చేసి కేంద్ర అనుమతులు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అధికారులు, అటవీ నిపుణులు సమన్వయంతో వ్యవహరించి ఎన్ని ప్యాసేజ్ లు ఏర్పాటు చేయాలో నిర్ణయించాలని సూచించారు.

రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించాలని మంత్రి సూచించారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి ఎకో టూరిజం పాలసీనిరూపొందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సత్తుపల్లి, కిన్నెరసాని ప్రాంతాల్లో అడవి దున్నల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ప్రత్యేక శాంక్చురీ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చ జరగింది. ప్రత్యేక శాంక్చురీ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు.

కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ల నిర్వహణ పై ఫీల్డ్ డైరక్టర్ లు ఇద్దరు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో గ్రామాల తరలింపు పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోనూ గ్రామాల తరలింపు ప్రక్రియ పై అధ్యయనం చేయాలని సూచించారు.

టైగర్ ట్రాకర్స్ తో పాటు అటవీ శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించేలా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.వేసవిలో అటవీ ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. టైగర్ రిజర్వుల్లో అగ్ని ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావాలని, ఆ దిశగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. అటవీ సమీప గ్రామాల ప్రజలను అగ్ని ప్రమాదాల నివారణ దిశగా చైతన్యవంతం చేసే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా స్టేట్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీ విధులు, అధికారాలుబీ వన్యప్రాణుల రక్షిత ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టేందుకు చర్యలు, రక్షిత ప్రాంతాల్లో 4 జి మొబైల్ టవర్ల నిర్మాణం, ఆప్టికల్ ఫైబర్ కేబుళ్ళ ఏర్పాటు, రోడ్ల నిర్మాణంబీ టైగర్ రిజర్వ్లు, ఇతర రక్షిత ప్రాంతాలలో కమ్యూనిటీ ఆధారిత పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహించడం తదితర అంశాల పై బోర్డు చర్చించింది. అటవీ శాఖలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సకాలంలో జీతాల చెల్లింపు, కన్జర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు, వన్యప్రాణుల దాడులలో పరిహారం పెంపు పట్ల మంత్రి చూపిన చొరవకు బోర్డు సభ్యులందరు మంత్రిని హృదయపూర్వకంగా అభినందించారు.